# పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు అందించాలి



రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

16లో..


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 29, మార్చి 2025 16 పేజీలు






# మండుతున్న.. ఎండలు

- రోజురోజుకు పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలు
- 40 డిగ్రీలకు చేరిన ఎండలు
- అల్లాడిపోతున్న ప్రజలు
- శీతల పానీయాలకు పెరిగిన గిరాకీ

జగిత్యాల బ్యూరో , ప్రభాతవార్త: వేసవి కాలం సమీపించడంతో భానుడు భగ.. భగమంటున్నాడు... వేసవికాలం ప్రారంభంలోనే ఎండలు దంచికొట్టడంతో ప్రజలు అల్లాడి పోతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో ప్రజలు బయటికి రావాలంటేనే ఇబ్బంది పడుతున్నారు. మార్చి నెలలోనే వేసవి తీవ్రత అధికంగా ఉండటంతో ఇక రానున్న ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత మరింతగా పెరిగే అవకాశం ఉండనుందని ప్రజలు భయపడుతున్నారు. అసలే సింగరేణి ప్రాంతం.. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల కంటే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు కావడం సర్వసాధారణమే అయినా కానీ ప్రజలు ఎండ వేడిమికి అల్లాడిపోతున్నారు.

2 లో..

# రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీలో ముసలం..

- చెన్నమనేని వికాస్ వర్సెస్ ప్రతాప రామకృష్ణ
- బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎన్నికలే విభేదాలకు ఆజ్యం



వేములవాడ, ప్రభాతవార్త. రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి పార్టీలో ముసలం మొదలైంది. ప్రతాప రామకృష్ణ వర్సెస్ చెన్నమనేని వికాస్ మధ్య రాజకీయ రగడ రగులుతోంది. ఇటీవల బిజెపి జిల్లా అధ్యక్షుడి ఎన్నికల్లో రామకృష్ణ వర్గానికి రాకుండా సిరిసిల్లకు చెందిన నాయకుడికి ఇవ్వడంతో విబేధాలు భగ్గుమన్నాయి. ఈ ఎన్నికల్లో వికాస్ రావు అనుకున్న వ్యక్తికే అధ్యక్ష పదవి దక్కింది. ఆ తర్వాత క్రమక్రమంగా ఇద్దరు నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా వైరుధ్యం మొదలైంది. ఇటీవలే బిజెపి కమిటీలను వేసింది. అందులో కూడా రామకృష్ణకు సంబంధించిన వ్యక్తులను దూరం పెట్టడంతో పార్టీలో అంతర్గతంగా పోరు జరుగుతోంది. తాజాగా శుక్రవారం రోజు వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ పంక్షన్‌లో వికాస రావు సతీమణి డాక్టర్ దీప జిల్లా మహిళా మోర్చ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నికపై కార్యక్రమాన్ని నిర్వహించారు.

2లో..

# ప్రేమ పేరుతో యువకుడి దారుణ హత్య



3లో..



- పుట్టినరోజు చివరి రోజు
- ముప్పిరి తోట గ్రామంలో విషాదఛాయలు
- పోలీస్ బందోబస్తు మధ్య అంత్యక్రియలు పూర్తి

ప్రభాతవార్త ఎలిగేడు: ప్రేమ వ్యవహారంతో ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో పూరెల్ల సాయికుమార్ 17ను డి గ్రామానికి చెందిన ముత్యం సదయ్య అనే వ్యక్తి గురువారం రాత్రి గొడ్డలితో దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఎస్సై సనత్ కుమార్ తెలిపారు గ్రామస్తుల పోలీసుల కథనం ప్రకారం ముప్పిరి తోట గ్రామానికి చెందిన..

## యాసంగి ధాన్యం కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలి



16లో..

రుణాల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేయాలి : కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాత వార్త: జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను 150కి పెంచుతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ సమీక్ష సమావేశం నగరంలోని స్వశక్తి భవన్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐకెపి ధాన్యం..

# రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపిలో ముసలం...

మొదటి పేజి తరువాయి..

ఈ కార్యక్రమానికి రామకృష్ణ వర్గానికి సమాచారం ఇవ్వకుండా నిర్వహించడంతో అంతర్గతంగా ఉన్న విభేదాలు బహిర్గతం అవుతున్నాయి.

చెన్నమనేని వికాస్ వర్సెస్ ప్రతాప రామకృష్ణ

బిజెపిలో ఇప్పుడు చెన్నమనేని వికాస్ వర్సెస్ ప్రతాప రామకృష్ణ మధ్య రాజకీయ రగడ తారాస్థాయికి చేరింది. 2024 ఎమ్మెల్యే ఎన్నికల తర్వాత ఇద్దరి మధ్య కొంత విబేధాలు ఉన్న ఎక్కడ బహిర్గతం కాలేదు. అప్పటి విభేదాలను దృష్టిలో పెట్టుకున్న వికాస్ రావు అనుకున్న వ్యక్తికి జిల్లా అధ్యక్ష బాధ్యతలను కట్టబెట్టారు. ఇద్దరి మధ్య పోటీలో అధిష్టానం వికాస్ రావు వైపు మొగ్గు చూపారు. జిల్లాలో ఇద్దరి మధ్య నడుస్తున్న కోల్డ్ వార్ పార్టీ శ్రేణుల దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. ఎటువైపు ఉంటే ఏం నష్టం జరుగుతుందో అనే కోణంలో ద్వితీయ శ్రేణి నాయకులు ఉన్నారు. ఈ మధ్య కాలంలో జరిగిన పార్టీ కార్యక్రమాలను ఎవరికీ వారే సొంతంగా నిర్వహిస్తున్నారు. వికాస రావు తండ్రి మాజీ గవర్నర్ విద్యా సాగర్ రావు అండదండలతోనే ఇన్నేళ్లుగా పార్టీలో ఏకచత్రాధిపత్యాన్ని పోషించారు. ఇప్పుడు విద్యా సాగర్ రావు కుమారుడే రాజకీయ ప్రత్యర్థిగా మారడంతో జిల్లా బిజెపిలో ఏం జరుగుతోందననే చర్చ జోరుగా జరుగుతోంది.

జిల్లా అధ్యక్షుని ఎన్నికలే విభేదాలకు ఆజ్యం...

బిజెపి తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని జిల్లాలకు తప్ప అన్ని జిల్లాలకు నూతన అధ్యక్షులను నియమించింది. రాజకీయంగా విభేదాలు ఉన్న జిల్లాలలో అధ్యక్షులను నియమించలేదు. కొద్ది రోజుల తర్వాత అధ్యక్షులు నియామకాలను చేపట్టింది. రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షునిగా ప్రతాప రామకృష్ణ వర్గానికి చెందిన వ్యక్తికి ఇవ్వాలని పట్టుబట్టిన చెన్నమనేని వికాస్ రావుకు ఉన్న పలుకుబడితో ఆయన అనుకున్న వ్యక్తికి అధ్యక్షల బాధ్యతలను కట్టబెట్టారు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య అంతర్గతంగా రాజకీయ పోరు మొదలైంది. ఇద్దరు నేతల మధ్య పోరుతో పార్టీ బలహీన పడుతోంది. రామకృష్ణ రాజకీయ జీవితం ఏనాడు వర్గ పోరును ఎదుర్కోలేదు. ఆయన అనుకున్న వారికే పదవులు దక్కేవి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా చేసిన రామకృష్ణ సిరిసిల్ల జిల్లా ఏర్పడిన తరువాత మూడు సార్లు జిల్లా అధ్యక్షునిగా కొనసాగారు. ఆయన పదవీ కాలం ముగియడంతో పోటీ నెలకొంది. ఇదే అదునుగా భావించిన ప్రత్యర్థి వర్గం జిల్లా అధ్యక్షుని ఎన్నికల్లో తమ వర్గానికి చెందిన వ్యక్తికే ఇప్పించుకోవాలని పావులు కదిపి నెగ్గారు. క్రమక్రమంగా రామకృష్ణ ప్రాతినిధ్యాన్ని తగ్గిస్తూ పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారు. వర్గ పోరు రాజకీయాలను నిశ్శద్ధంగా పరిశీలిస్తున్న రామకృష్ణ మళ్లీ పార్టీలో పూర్వ వైభవం కోసం ఏం చేస్తారో వేచి చూడాల్సిందే. ఇంత జరుగుతున్న అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో జిల్లాలో బిజెపి పార్టీ పూర్తిగా బలహీనపడే పరిస్థితులు నెలకొంటున్నాయి.

# మండుతున్న ఎండలు

మొదటి పేజి తరువాయి..

**- 40 డిగ్రీలకు చేరిన ఎండలు....**

వేసవి ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. శుక్రవారం 40 డిగ్రీలకు ఉష్ణోగ్రత చేరడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇంటి నుంచి బయటికి రావాలంటేనే జంకుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు ఉదయం ఏడు గంటల నుంచే ఎండ తీవ్రత ఉండటంతో అత్యవసరం అయితేనే తప్ప ఇంటి నుంచి ఎవరూ బయటికి రావడానికి ఇష్టపడటం లేదు. ఎండ వేడిమి నుంచి రక్షించుకునేందుకు ప్రజలు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారు. శీతల పానీయాలను ఆశ్రయిస్తున్నారు. భానుడు ఉగ్రరూపం దాల్చడంతో చిరువ్యాపారులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. మద్యాహ్నం సమయంలో గిరాకీలు లేకపోవడంతో తమ వ్యాపారాలు బంద్ చేసుకొని సాయంత్రం వేళల్లో తెరవాల్సి వస్తోందని చెప్పలేకపోతున్నారు.

**నిర్మానుష్యంగా మారుతున్న రహదారులు...**

ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో మద్యాహ్నం సమయంలో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎటువైపు చూసినా కానీ ప్రధాన రహదారి మొత్తం జనం లేక కర్ఫ్యూని విదించినట్లు కనిపిస్తోంది. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వాహనదారులు, పాదచారులు ఎవరూ కూడా బయటికి రాలేకపోతున్నారు. ప్రజలు ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. దాహార్తిని తీర్చుకునేందుకు ప్రజలు శీతల పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో శీతల పానీయాలకు, జ్యూస్‌లకు గిరాకీ పెరిగింది.

# రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యం

**-ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి**

**-శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు**

**-కాటారం, మహాముత్తారంలో సన్నాహక సమావేశం..**

కాటారం/మహాముత్తారం, ప్రభాతవార్త

ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు కాటారం, మహాముత్తారం మండలకేంద్రాలలో శుక్రవారం జై బాబు, జైభీమ్, జై సన్విధానన అభియాన్ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్, మంథని నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జంగా రాఘవరెడ్డి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యంగా చేపట్టిన నినదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్‌ను మంథని



నియోజకవర్గ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలిసికట్టుగా ఉండి కార్యచరణలో భాగస్వామ్యం కావాలని అన్నారు. కాటారంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీటూరి మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, చింతకాని మాజీ ఎంపిటీసీ కొసరి భాస్కర్, పట్టణ అధ్యక్షుడు మంత్రి నరేష్, కుంభం రమేష్‌రెడ్డి, పసుల మొగిలితో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా మహాముత్తారం మండలంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి, పీసీసీ సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, రాష్ట్ర క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గంట దేవేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లింగమళ్ల శారధ-దుర్గయ్య, మాజీ కో-ఆప్షన్ సభ్యులు నజీర్ ఖాన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాత, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాలోత్ వంశీరాజ్, మాజీ సర్పంచులు లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముక్కెర రాంనారాయణ గౌడ్, మాజీ ఎంపిటీసీ తాటి లచ్చయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు లింగమళ్ల రాజయ్య, జీసిసి డైరెక్టర్ రాంనేని వెంకట్రాజం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గడ్డం రాజబాబు గౌడ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి పాఠశాలను సందర్శించిన ములుగు జిల్లా విద్యార్థులు

*నడికూడ, మార్చి 28,ప్రభాతవార్త :*

హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం రోజున ములుగు జిల్లా వెంకటాపురం మండలం నారాయణపూర్ పిఎంశ్రీ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ట్విన్నింగ్ స్కూల్లో భాగంగా శుక్రవారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ ట్విన్నింగ్ స్కూల్స్ అంటే వివిధ సామాజిక ఆర్థిక నేపథ్యాల నుండి వచ్చిన పాఠశాలల మధ్య భాగస్వామ్యం. ఈ భాగస్వామ్యం ద్వారా పాఠశాలల మధ్య ఉత్తమ అభ్యాసాలు, వనరులను పంచుకునే వాతావరణాన్ని సృష్టించడం దీని లక్ష్యం అని అన్నారు. ములుగు జిల్లా నుంచి రావడం వారి ఉపాధ్యాయ బృందానికి మా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల పక్షాన విద్యార్థిని విద్యార్థుల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.అదేవిధంగా పాఠశాలకు సందర్శనకు వచ్చిన ప్రధానోపాధ్యాయులు టి. ఓదేలు మాట్లాడుతూ చర్లపల్లి ప్రాథమిక పాఠశాల చాలా బాగుందని, ఇక్కడ ప్రార్థన జరిగే విధానము చాలా బాగుందని, పాఠశాలలోని లైబ్రరీ, వంటగది, తరగతి గదులను, కిచెన్ గార్డెన్ , ఆట స్థలమును, సాంస్కృతిక కార్యక్రమాలను పరిశీలించడం జరిగిందని,ఇక్కడ జరిగే వినూత్న బోధనా పద్ధతులను, ప్రత్యక్ష పరోక్ష బోధనా పద్ధతులను ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ఇక్కడ అన్ని వసతులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఇక్కడ ఉన్నాయని తెలుసుకుని ట్వినింగ్ స్కూల్లో భాగంగా మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులను ఇక్కడ తీసుకురావడం జరిగిందని అన్నారు. ఇక్కడి పాఠశాల వాతావరణం చూసి పిల్లలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో విజ్ఞానాన్ని ఆనందాన్ని సంతోషాన్ని మా పిల్లలు పొందాలని కూడా అన్నారు. స్కూలు ప్రాంగణంలోని అంగ న్వాడి సెంటర్ ను కూడా సందర్శించి చాలా బాగు ందన్నారు.అనంతరం ఇరు పాఠశాల పిల్లలు సంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ అచ్చ సుదర్శన్ ,ఉపాధ్యాయులు కంచరాజు కుమార్, పిఎంశ్రీ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు టి.ఓదేలు ఉపాధ్యాయులు బి.కమలాకర్ ద్యార్థులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ లు వినయముతో జీవించాలి

**కౌన్సిలింగ్ లో సిఐ పులి రమేష్**

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండలంలోని వివిధ గ్రామాలలో కేసులు ఉన్న రౌడీ షీటర్లకు శుక్రవారం రోజున సిఐ కార్యాలయంలో పులి రమేష్ ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇచ్చి వారినీ ఉద్దేశించి మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రౌడీ షీటర్లు గ్రామాలలో సమస్యలను తలెత్తకుండా ఉండాలని వినయం విధేయత మంచి నడవడి ప్రయనీ కులపట్ల గౌరవం వివేకం మంచి మనసుతో జీవించాలని అన్నారు గ్రామాలలో ఏదైనా సమస్యలను తలెత్తి తే క్రిమినల్ కేసుల తో పాటు పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఈ సందర్భంగా వారిని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీఐ పులి రమేష్ తో పాటు ఎస్సై ప్రవీణ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నార్కోటిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన నార్కోటిక్ బ్యూరో ఎస్పీ రూపేష్

వరంగల్ క్రైమ్ , ప్రభాతవార్త



శుక్రవారం రూపేష్ ఐపీఎస్ పోలీస్ సూపరింటెండెంట్, నార్కోటిక్స్ బ్యూరో నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్, వరంగల్ ను బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది వివరాలు తెలుసుకోవడంతో పాటు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణా, వాడకాన్ని పూర్తిగా నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదంతో చర్యలు తీసుకుంటున్నది. ఈ క్రమంలో నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సమావేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలని రూపేష్, ఐపీఎస్ దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల ముప్పు నుండి రక్షించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి సమావేశం లో కే.సైదులు, డి ఎస్ పి బి.రవిందర్, ఇన్స్పెక్టర్ మరియు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ముఖ్య ఉద్దేశం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

సద్గునాలను పెంపొందించ డమే రంజాన్ మాస ముఖ్య ఉద్దేశమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పట్టణ ముస్లిం పెద్దలు, పోలీసు ముస్లిం ఉద్యోగులకు ఎస్పీ ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... క్రమశిక్షణ, దాతృత్వం కలయికే రంజాన్ మాసం అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, డిటిఓ సందాని, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు, పట్టణ ముస్లిం పెద్దలు, పోలీసు ముస్లిం ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో యువకుడు దారుణ హత్య


**-పుట్టినరోజు చివరి రోజు -ముప్పిరి తోట గ్రామంలో విషాదఛాయలు-పోలీస్ బందోబస్తు మధ్య అంత్యక్రియలు పూర్తి**

ప్రభాతవార్త ఎలిగేడు:

ప్రేమ వ్యవహారంతో ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో పూరెల్ల సాయికుమార్ 17ను డి గ్రామానికి చెందిన ముత్యం సదయ్య అనే వ్యక్తి గురువారం రాత్రి గొడ్డలితో దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఎస్సై సనత్ కుమార్ తెలిపారు గ్రామస్తుల పోలీసుల కథనం ప్రకారం ముప్పిరి తోట గ్రామానికి చెందిన పూరెల్ల పరశురాములు గౌడ్ జోష్నలకు ఒక కొడుకు ఒక బిడ్డ సాయి కుమార్ చదువు మధ్యలోనే మానేసి తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు ఇదే గ్రామానికి చెందిన ఓ యువతితో రెండు సంవత్సరాల నుండి ప్రేమలో ఉన్నాడు యువతి ఇంట తెలిసి గొడవలు కూడా జరిగాయి సాయికుమార్ తో తిరగవద్దని తండ్రి సదయ్య తల్లి అమ్మాయికి ఎంతో చెప్పినా వినకపోగా రోజు ఫోన్లో మాట్లాడడం కలిసి తిరగడంతో పగను పెంచుకున్న తండ్రి సదయ్య సాయికుమార్ పుట్టిన పుట్టినరోజు తన స్నేహితులతో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద జరుపుకుంటుండగా లాగైనా చంపాలని కుట్ర పని తన వాహనంపై దేవాలయ వద్దకు వెళ్లి తన తెచ్చుకున్న గొడ్డలితో మెడపై నరకడంతో మృతుడు భయంతో పరుగు పెడుతున్న సాయికుమార్‌ను వెంబడించి గ్రామ కూడలి వద్ద గొడ్డలితో నరకడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఎదిగిన కొడుకు తమ కళ్ళముందే మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలతో గ్రామంలోని ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించాయి మృతుని చెల్లె కొంత కాలం క్రితం డెంగీ జ్వరంతో మృతి చెందడంతో పరుశరాములు గౌడ్ జోష్ణలు మానసికంగా కృంగిపోయారు గురువారం రాత్రి కుమారుడు సాయికుమార్ కూడా హత్యకు గురి కావడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు పోలీసు బందోబస్తు మధ్య అంత్యక్రియలు పూర్తి చేశారు గ్రామంలో ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా టికెట్లు ఏర్పాటు చేసి బందోబస్తు ఏర్పాటు చేశారు గురువారం రాత్రి పెద్ద పెల్లి ఏసిపి గజ్జి కృష్ణ సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతిని తల్లిదండ్రులను హత్యపై అన్ని వివరాలు సేకరించారు నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ చేశారు మృతుని తండ్రి పరిషరాములు గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు







## సినీ ఫక్కీలో నగదు అపహరణ

**రూ. లక్ష 50 వేలు మాయం చేసిన దుండగులు**

కోరుట్ల ప్రభాతవార్త:



మాయ మాటలు చెప్పి ఓ వ్యక్తి వద్ద నుంచి నగదు అపహరించుకు వెళ్లిన సంఘటన శుక్రవారం ఎస్బిఐ బ్యాంకు ప్రాంతంలో జరిగింది. బాధితుడు చింతకింది శ్రీహరి వివరాల ప్రకారం పాత బస్టాండ్ సమీపంలోని ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ బ్యాంక్ నుండి శ్రీహరి రూ. లక్ష 50 వేలు విత్ డ్రా చేసుకొని వచ్చి తన ద్విచక్ర వాహనంలో పెట్టుకున్నాడు. ఇది గమనించిన నలుగురు దుండగుల్లో ఒకరు శ్రీహరి వద్దకు వచ్చి తన నగదు అక్కడ పడిపోయింది చూడండి అని ఒకరు తెలపడంతో డబ్బులు నిజంగానే పడిపోయాయేమోనని అటు తిరగక తన ద్విచక్ర వాహనంలో ఉన్న బ్యాగును ఇద్దరు గుర్తుతెలియని ఎత్తులు దొంగలించి ద్విచక్ర వాహనంపై అక్కడ నుంచి ఊడాయించారు. ఇది గమనించిన శ్రీహరి తన నగదు దొంగిలించారని గుర్తించి లబోదిబోమన్నాడు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు చేరుకొని ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు. నగదును దొంగలించిన దుండగులు ద్విచక్ర వాహనంపై వెళ్లగా పలు సీసీ కెమెరాలు రికార్డ్ అయ్యాయి. సీసీ కెమెరాల్లో రికార్డ్ అయిన వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ శ్రీకాంత్ సూచించారు.

## పట్ట పగలే కొదురుపాక లో దొంగతనం

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలంలోని కొదురుపాక గ్రామంలో పట్ట పగలే దొంగలు చోరీ చేశారు. వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన జలజ ఉదయం అంగన్‌వాడీ సెంటర్ కు వెళ్లగా తమ ఇంటికి తలుపులు మూసి వెళ్లారు. వచ్చి చూసేసరికి బీరువాలోనే వస్తువులు చిందరవందరగా పడి ఉండడానికి గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు ఫిర్యాదులు స్వీకరించి కేసు నమోదు చేశారు. సుమారుగా ఐదు తులాల బంగారం, 24 తులాల వెండిని దొంగలు తీసుకుని వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సిలువ ధ్యాన ప్రత్యేక ప్రార్థనలు

బోనకల్, ప్రభాతవార్త :

బహిరంగ సిలువ మార్గం లో పాల్గొన్న మధిర విచారణ ఫాదర్ శాంత కుమార్,శౌరి ఫాదర్‌మండలం కలకోట గ్రామంలో పరిశుద్ధ శిలువ మార్గం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఏసుక్రీస్తు శిలువలో పడిన శ్రమలు గుర్తు చేసుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు కలకోట ఆర్ సి.యం చర్చిలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పరిశుద్ధ శిలువ మార్గాన్ని ఘనంగా నిర్వహించారు.

## నేరెళ్ళలో అగ్ని ప్రమాదం

**- 5 తాడిచెట్లు దగ్ధం**

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం నేరెళ్ల గ్రామంలో తాటి వనంలోని కల్లుమండువ వద్ద ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో ఐదు తాటిచెట్లు దగ్ధమయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న సిఐ హరికృష్ణ తన సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. తక్షణమే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది ప్రమాదస్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. అగ్నిమాపక విభాగం, పోలీసులు సకాలంలో జోక్యం చేసుకోవడంతో ఒక పెద్ద విషాదాన్ని నిరోధించింది. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా వేడి వేసవి కాలంలో మంటల వల్ల కలిగే ప్రమాదాల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలను నివారించడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు నివాసితులను కోరారు. గౌడ కులస్థులకి ఈ మంటలు గణనీయమైన నష్టాన్ని కలిగించాయి. అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.

## తాళం వేసిన ఇళ్లలో చోరీ

గొల్లపల్లి ప్రభాతవార్త :



తాళం వేసి ఉన్న ఇళ్లలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు.గొల్లపల్లి మండలంలోని వెంగలాపూర్‌లో తాళం వేసి ఉన్న ఇండ్లు లక్ష్యంగా దొంగలు దొంగతనాలకు పాల్పడ్డారు. బలభక్తుల మల్లేశం ఇంటిలోకి గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి అర తులం బంగారు కమ్మలు, 15 తులాల వెండి వస్తువులు దొంగలించారు. క్లూస్ టీం ఆధ్వర్యంలో ఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. బాధితుడు మల్లేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## ఎలక్ట్రిక్ వైర్ దొంగను పట్టుకొని దేహశుద్ధి చేసిన సిబ్బంది

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

వేములవాడ దేవస్థానం, మున్సిపల్ కార్యాలయం చెందిన ఎలక్ట్రిక్ వైర్లను గత కొంతకాలంగా దొంగతనం చేస్తున్న వ్యక్తిని దేవస్థాన సిబ్బంది పట్టుకొని చెట్టుకు కట్టేసి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించడం జరిగింది ఈ దొంగతనం చేసిన వ్యక్తి పేరు శ్రీనివాస్ అని కోరుట్ల లోని మండలం కల్లూరు గ్రామానికి చెందిన వాడని గుర్తించడం జరిగింది

## చికిత్స పొందుతూ యువకుడు ఆత్మహత్య

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండల కేంద్రానికి చెందిన రొయ్యల రాజ్‌కుమార్ (26) అనే యువకుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ నెల 17న పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించగా, వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తుండగా గురువారం పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుని తల్లి రొయ్యల కొమురమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు.

## వ్యవసాయ మోటర్ దొంగతనానికి ప్రయత్నించిన కేసులో నిందితునికి ఆరు నెలల జైలు శిక్ష

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోతే గ్రామానికి చెందిన రైతు అనిల్ తేదీ 03 జనవరి 2024 రోజున పొలం పనుల నిమిత్తం ఉదయం 10 గంటలకు వెళ్లగా పొలం దగ్గర ఎవరో గుర్తుతెలియని వ్యక్తి వ్యవసాయ మోటార్ దొంగిలిస్తున్నట్టు గుర్తించి పట్టుకోవడానికి ప్రయత్నించగా నిందితుడు అనిల్ ను గాయపరిచి తప్పించుకునేందుకు ప్రయత్నించడంతో చుట్టుపక్కల పొలంలో పనిచేస్తున్న మిగతా రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన జగిత్యాల రూరల్ ఎస్.ఐ సదకర్ తన సిబ్బందితో కలిసి వ్యవసాయ మోటర్ దొంగలించిన నిందితుడు ఫీరాజ్ గ్రామం ఉత్పల్లి బోధన్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరిచారు కోర్టు కానిస్టేబుల్ రామకృష్ణ సాక్షులను ప్రవేశపెట్టగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజని తమ వాదన వినిపించి నేరం రుజువు కావడంతో నిందితుడికి 6 నెలల జైలు శిక్ష తోపాటు 100 రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి శ్రీమతి శ్రీనిజ కోహిర్కర్ తీర్పునిచ్చారు.

## పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడులు

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమా చారంతో సిసిఎస్ పోలీసు లు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరు గురిని అదుపులోకి తీసు కొని వారి వద్ద నుంచి రూ. 22వేల 920 నగదు, ఆరు మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని కోరుట్ల పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.


## అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుడికి జైలు శిక్ష

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిదికి చెందిన నిందితుడు ఎండి అంకుష్ వయస్సు 20 సంవత్సరాలు అనే వ్యక్తి మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని వెంటపడి, అసభ్యకరంగా ప్రవర్తించడంతో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై 2019 సంవత్సరంలో కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్.ఐ శివ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా కోర్టు కానిస్టేబుల్ సాగర్ సాక్షులను ప్రవేశపెట్టగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ రావు తమ వాదన వినిపించి నిందితుడి పై నేరం రుజువు కావడంతో సాక్ష్యలను విచారించిన గౌరవ న్యాయమూర్తి శ్రీమతి నీలిమ నిందితుడికి 2 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 25,000 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు, సిఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ సాగర్, సిఎంఎస్ కానిస్టేబుల్ కిరణ్, రాజులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించారు.

# చక్కెర ఫ్యాక్టరీ గురించి మాట్లాడే అర్హత కోరుట్ల ఎమ్మెల్యేకు లేదు

### షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉంది



కోరుట్ల, ప్రభాతవార్త:

దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఎమ్మెల్యే సంజయ్ షుగర్ ఫ్యాక్టరీ కోసం అసెంబ్లీలో ప్రస్తావించడం విడ్డూరంగా ఉందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో గల ఏకైక రైతు ఆధారిత పరిశ్రమ అయినటువంటి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఉందన్నారు. గురువారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం షుగర్ ఫ్యాక్టరీ గురించి అసెంబ్లీలో ప్రస్తావించడం సరికాదని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అట్టి కమిటీ షుగర్ ఫ్యాక్టరీని సందర్శించిన విషయం అందరికీ తెలిసిందేనని, కాంగ్రెస్ పార్టీ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం ఇప్పటివరకు 180 కోట్ల బ్యాంకు బకాయిలను కూడా చెల్లించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నడుస్తున్న ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని మూసి వేయించిన ఘనత కల్వకుంట్ల కుటుంబానికే దక్కుతుందన్నారు. ఇప్పటికైనా రైతులను ప్రజలను పక్కదోవ పట్టిం చడం మానుకోవాలన్నారు

## కోరుట్ల ఏరియా హాస్పిటల్‌లో
# వేములవాడ హాస్పిటల్ కాయకల్ప పీర్ అసెస్‌మెంట్ బృందం

కోరుట్ల, ప్రభాతవార్త:



స్వచ్ఛభారత్ అభియాన్ లో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వారిపై గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కాయకల్ప ప్రోగ్రాం ని హెల్త్ ఫెసిలిటీస్ లో నిర్వహిస్తుండగా, ఇందులో భాగంగా కోరుట్ల ఏరియా హాస్పిటల్ సందర్శించిన వేములవాడ కాయకల్ప బృందం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ పరిసరాలు, హాస్పిటల్ సిబ్బంది పనితీరు, హాస్పిటల్ సానిటేషన్ పనితీరు, స్టాఫ్ ఇన్ఫెక్షన్, కంట్రోల్ పేషంట్లకు అందుతున్న వైద్య సేవ గురించి వైద్య బృందం గురించి స్టాఫ్ నర్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. బయో మెడికల్ వేస్టేజ్ ని ఎలా వాడుతున్నారు, ఫైర్ ఆక్సిడెంట్ ట్రైనింగ్ ని సేవలు హాస్పిటల్ వైద్య బృందం రోగులతో ఫ్రెండ్లీగా ఉన్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇన్ఫెక్షన్ ప్రోటోకాల్స్ పాటిస్తున్నారా, ప్రజలకు వివరిస్తున్నారా అడిగారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేములవాడ కాయకల్ప సిబ్బంది డాక్టర్ రవీందర్, డాక్టర్ అనిల్ నర్సింగ్ ఆఫీసర్స్ బ్లోసమ్ ,ఝాన్సీ రాణి కోరుట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా సునీత రాణి ఆర్ ఎం ఓ డా వినోద్, శానిటేషన్ ఇంచార్జ్ డా రమేష్ డా చైత్యన సుధ డా నిలోఫర్ డా కల్యాణ్ నర్సింగ్ సూపరింటెండెంట్ సరళ,లలిత మేరీ, నర్సింగ్ ఆఫీసర్ కవిత,కరుణ ఐ సి ఎన్ సురేందర్, ఫార్మసిస్ట్ ఉదయ్ ప్రసాద్ సానిటేషన్ సూపర్వైజర్స్ మర్రి సంతోష్,రాజేందర్ టిబి బృందం, ఐ సి టి సి బృందం తదితరులు పాల్గొన్నారు.

## షాది ఖానా లో ఇఫ్తార్ విందు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణ శివారులోని ముస్లిం షాదీఖానాలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎంఏ నయీమ్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో కోరుట్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ముస్లింల సోదరులకు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కులమతాల కతీతంగా కలిసికట్టుగా ఉండాలన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ గౌడ్, సీనియర్ నాయకులు అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, ఎలిశెట్టి భూమరెడ్డి, ఆడేపు మధు లతోపాటు ముస్లింలు పాల్గొన్నారు.

## కోడలుకు అక్రమ విరాసత్ పై అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లి గ్రామ నివాసులైన చిక్కుడు సులోచన శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు చేసినారు తన భర్త చిక్కుడు కొమురయ్య మరణించినాడు అదేవిధంగా తన కుమారుడు కుమారస్వామి కూడా మరణించినాడు తన భర్త కొమురయ్య పేరు మీద ఉన్న పట్ట భూమి 7 ఎకరాల పైచిలుకు భూమి అక్రమ విరాసత్ ప్రక్రియ ద్వారా నాకు తెలియకుండా తన కోడలు రమ్యకు విరాసత్ చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటూ అక్రమంగా చేసిన విరాసత్ ను రద్దు చేయాలని పిట్టల ఎల్లయ్యపల్లెకు చెందిన చిక్కుడు సులోచన అధికారులకు ఫిర్యాదు చేశారు అలాగే మాకు తెలియకుండా మా కోడలు రమ్యకు అక్రమంగా చేసిన విరాసత్ ను రద్దు పరచుకుంటూ విరాసత్ చేసిన అప్పటి అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు

## సీసీ రోడ్ల పనుల ప్రారంభం

మేడిపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని వల్లంపెల్లి గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రోడ్ కోసం అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సాయిని గంగారెడ్డి, నవీన్, గౌరీ దశరథం, రమేష్, రాజేశ్వర్ లతో పాటు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుట్ల జమే మస్జిద్ కమిటీ ఉపాధ్యక్షుడు మసీఉద్దీన్ డిమాండ్ చేశారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు శుక్రవారం నమాజ్ అనంతరం నల్ల రిబ్బన్ ధరించి శాంతియుత నిరసన తెలిపారు. అంతకుముందు బిల్లును వెనక్కి తీసుకునేలా మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు వల్ల ముస్లిం సమాజానికి, మస్జీద్ లకు, మదరసాలకు, ఖభరస్తాన్ లకు, ముస్లిం సమాజం యొక్క మతపరమైన స్వేచ్ఛకు నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ప్రవేశ పెట్టిందన్నారు. ఈ బిల్లు వల్ల ముస్లిం సామాజిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఈ బిల్లును వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుజాయిత్ అలీ,హస్సన్,జాకీ, షబ్బీర్, బషీర్,అసద్, షోయబ్,ఫజల్ తదితరులు పాల్గొన్నారు.




## జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ ప్రోగ్రాం మండల కో-ఆర్డినేటర్‌ల నియామకం

కథలాపూర్ (మార్చి 28 ప్రభాతవార్త):

ఏఐసీసీ,టీపీసీసీ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండలంలో జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించి కథలపూర్ మండల కో ఆర్డినేటర్ గా పుప్పాల కొమురయ్య ను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సూచన మేరకు నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని వారు పేర్కొన్నారు.

## ప్రజా ప్రతినిధులు కలిసిన అంబేద్కర్ సంఘ నాయకులు

మేడిపల్లి, ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రజా ప్రతినిధులను స్థానిక అంబేద్కర్ సంఘ నాయకులు శుక్రవారం కలిశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు మొట్టమొదటగా తెలంగాణ లో అమలైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,అడ్లూరు లక్ష్మణ్, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ మాజీ మంత్రి కేటీఆర్‌లను కలిసి కృతజ్ఞతలు తెలిపామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటగా ఆమోదం తెలపడం ఆనందంగా ఉందన్నారు. 30 సంవత్సరాలుగా సాగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తగిన ఫలితం దక్కిందని అన్నారు. భవిష్యత్ లో మాదిగ, మాదిగ ఉపకులాల విద్యార్థులకు విద్యా, ఉద్యోగ రంగాలలో అనేక అవకాశాలు వస్తాయని తెలిపారు. వర్గీకరణ బిల్లు ఆమోదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ, బీజేపీ పార్టీల కు ధన్యవాదాలు తెలుపడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్,ఉమ్మడి మేడిపల్లి మండలం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు బంగారు దీపక్, భీమారం మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మాకులి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల సౌకర్యాల దినోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



ప్రతి నెలలో నాలుగో శుక్రవారం రోజును ప్రయాణికుల సౌకర్యాల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు శుక్రవారం కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం కొరకు బస్టాండ్ లో ఫ్యాన్లను, కుర్చీలను, టాయిలెట్లను, త్రాగునీరును, బస్టాండ్ పరిసరాలను పరిశీలించారు. ప్రయాణికులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ డిప్యూటీ సూపరిండెంట్ గంగారం, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయ, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్ పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ పట్టణములోని షాదిఖానా ముస్లిం కమ్యూనిటీ హాల్ లో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని,ప్రార్ధనలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులు పవిత్రంగా,ఉపవాస దీక్ష తో కొనసాగిస్తారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణుల సంక్షేమం,అభివృద్ధి కోసం కృషి చేస్తున్నదని, జగిత్యాల నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారం తోమస్జీద్, శదీఖాన,అశురఖాన,ఖబరస్తాన్‌ల అభి వృద్ధి కోసం గతంలో నిధులు మంజూరు చేయటం జరిగింది అని గుర్తు చేశారు ఎమ్మెల్యే. ముస్లిం మైనారిటీ లకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.మైనార్టీ గురుకుల పాఠశాల లో 40 శాతం డైట్ చార్జీలు పెంచి,విద్యార్థులకు నాణ్యమైన ఆహారం,వసతి కల్పనను ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం లోకుల మత తేడా లేకుండా అందరి సంక్షేమం కోసం కృషి చేస్తున్నాం అన్నారు.ఈ కార్య క్రమంలో తహాశీల్దార్ కయ్యూమ్ , ఎంపీడీవో చిరంజీవి, మాజీ మున్సి పల్ ఛైర్మెన్ మోర హనుమాండ్లు,పీఏసీఎస్ ఛైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి,కోల శ్రీనివాస్,రవీందర్ రావు,పడిగేల రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, మోహన్,నాయకులు ఇంతియాజ్,సొహెల్,బాబా, మూఖీమ్, కౌన్సి లర్లు,నాయకులు,మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులు

## పి ఆర్ టి యు టి ఎస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో నగదు రహిత వైద్యం కోసం ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ప్రభుత్వము మంజురు చేస్తుందని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు ప్రభుత్వ పాఠశాల నూతన జగిత్యాల లో పనిచేస్తు పదవి విరమణ పొందుతున్న కె సదానంద చారి ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగలు గా హాజరై వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల తర్వాత ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు సమావేశం ఏర్పాటు చేసి హెల్త్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని వారన్నారు ఈ సందర్భంగా సదానంద చారి 29 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయునిగా వివిధ పాఠశాలల్లో పనిచేసి విద్యార్థు ల భవిష్యత్తు కు బంగారు బాటలో వేశారని వారు సేవే లక్ష్యంగా పాఠశాల అభివృద్ధి కొరకు విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఎనలేని సేవలు చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పని చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాపు రెడ్డి సమన్వయకర్త వేణు గోపాల్ ప్రధానోపాధ్యాయులు లలిత వెంకటేశ్వరచారి సత్యరాజు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు

# విద్యుత్ డిమాండ్‌కి అనుగుణంగా పటిష్ట చర్యలు

## సూపరింటెండ్ ఇంజనీర్ సాలియా నాయక్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ప్రస్తుతం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కి అనుగుణంగా జగిత్యాల జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జగిత్యాల విద్యుత్ సూపరిం టెండ్ ఇంజనీర్ సాలియా నాయక్ అన్నారు.ఈ సందర్భంగా కథలాపూర్ సెక్షన్ పరిదిలో చింతకుంట సబ్ స్టేషన్ లో రెండు ఫీడర్లకి కలిపి ఉన్న ఒకే బ్రేకర్ స్థానంలో అదనపు నూతన బ్రేకర్ ప్రారంభించి రెండు ఫీడర్లకు రెండు బ్రేకర్ లు చేయడం వల్ల వినియోగదారులకు నిరంతర సరఫరా చేయగలమని అన్నారు కథలపూర్ స్థానిక పొలాల్లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట నిర్వహించి రైతులకు కెపాసిటర్ వాడడం వలన వాటి ఉపయోగాలు మరియు విద్యుత్ సమస్యలు ఉంటే లోకల్ సిబ్బందితో మాట్లాడి సమస్యలు పరిష్కరించుకోవాలని మరియు విద్యుత్ భద్రత సూత్రాలు రైతులకి సూచించారు..తదనంతరం కోరుట్ల టౌన్ 2 సెక్షన్ పరిదిలో నూతన 63కేవీ మరియు ఐలాపూర్ లో 100 కేవి నియంత్రికలను ఛార్జ్ చేసి ఓవర్ లోడు సమస్యని పరిష్కరించామని తెలిపారు.ఈ



కార్యక్రమాల్లో మెట్పల్లి డి ఈ గంగారాం, ఏ డి ఈ లు అంజనేయరావు , రఘుపతి , ఏ ఈ లు భూమేశ్వర్, సత్యనారాయణ , నవీన్ మరియు విద్యుత్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం కల్లెడలో శుక్రవారం రోజున రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు ఆయిల్ పామ్ సాగుకు అన్ని రకాల నేలలు అను కూలంగా ఉంటాయని వీటి సాగుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాయి తెలిపారుఈ పంటకు చీడ పీడల బెడద చాలా తక్కువగా ఉండడమే కాకుండా కోతులు పంటను నాశనం చేయలేవని మొదటి మూడు సంవత్సరాలు అంతర పంటలుగా వరి చెరుకు తప్ప మిగిలిన అన్ని పంటలు సాగుచేసుకోవచ్చని ఒకసారి ఆయిల్ ఫామ్ మొక్కలు నాటితే 30 సంవత్సరాల వరకు ప్రతి నెల ఆదాయం పొందవచ్చు అన్నారు ఒక మొక్క ఖరీదు 193 రూపాయలు ఖర్చు కాగా దానిలో 173 రూపాయలను ప్రభుత్వం సబ్సిడీ లభిస్తుందని రైతు తన వాటాగా ఒక మొక్కకి 20 రూపాయలు తెలిస్తే సరిపోతుంది అన్నారు డ్రిప్ ఇరిగేషన్ కి కూడా రైతు యొక్క మొత్తం భూమిని బట్టి 90శాతం మరియు 80శాతం సబ్సిడీ లభిస్తుందని ఎకరానికి 4200 చొప్పున ఎన్ని ఎకరాలు పెడితే అన్ని ఎకరాలకు 4 సంవత్సరాల వరకు ప్రతి సంవత్సరం రైతు ఖాతాలో జమవుతుందని తెలిపారుఆయిల్ పామ్ పంట పెట్టాలి అనుకునే రైతులు ఎకరానికి 1140 రూపాయల చొప్పున డి హెచ్ ఎస్ ఓ జగిత్యాల పేరు మీద డి డి తీసి మీ సంబంధిత ఎ ఈ ఓ కి అందజేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ఏవో తిరుపతి నాయక్ పాక్స్ ఛైర్మన్ కల్లెడ రైతులు ఏఈఓ రవళి పాల్గొన్నారు

# శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ ద్వారా జగిత్యాల జిల్లాలో ఎస్సి, మైనారిటీ యువకులకు స్ర్పాక్స్ రూరల్. మరియు అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా ఉచిత శిక్షణ పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకై దరఖాస్తులు స్వీకరించుట కొరకు క్రింద తెలిపిన వివిధ రకాల కోర్సులపై శిక్షణ, ఉద్యోగ కల్పన కోసం ఆసక్తి, అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సంబంధించిన అధికారులు తెలిపారు.

# జగిత్యాల వార్త

## వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

బీర్ పూర్ ప్రభాతవార్త:




జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం సహకార సంఘం అధ్యక్షులు ముప్పాల రామచందర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా కేడిసిసి ఛైర్మన్ మాట్లాడుతూ రైతులకు సేవ చేసేందుకు పాలకవర్గాన్ని పొడిగించినందుకు ముందుగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం తరఫున తీసుకున్న లోన్స్ అన్ని సకాలంలో చెల్లించాలని సంఘంలో డిపాజిట్లు చేయాలని రైతులను సూచించారు. సంఘం పరిధిలోని రైతులకు సహకార సంఘం ద్వారా ఎరువుల పై అవగాహన ఇఫ్కో వారి ద్వారా రైతులకు తగు సూచనలు చేస్తూ ఉపయోగించే విధానం గురించి తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగూరు కే.డి సి.సి బ్యాంక్ మేనేజర్ హరిప్రసాద్, ఇఫ్కో సంస్థ ఏరియా మేనేజర్ శ్రీధర్, కేడీసీసీబీ మెంబర్ మందాటి సాగర్, సంఘం పాలకవర్గ సభ్యులు వురడి కొమురెల్లి, చెరుపురి సుభాష్ యాదవ్,వంగపల్లి కృష్ణారావు, చల్ల రాజం, చిగురు రాములు, నరిమెట్ల సతీష్ ,చిక్కుల రవీందర్, నాగేల్లి లచ్చవ్వ, పోడూరి పోశం ,సరదా లక్ష్మీ మ్రరాజు, సెక్రటరీ తిరుపతి మరియు వివిధ గ్రామాల రైతులు సహకార సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ ద్వారా జగిత్యాల జిల్లాలో ఎస్సి, మైనారిటీ యువకులకు స్ర్పాక్స్ రూరల్ మరియు అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా ఉచిత శిక్షణ పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకై దరఖాస్తులు స్వీకరించుట కొరకు క్రింద తెలిపిన వివిధ రకాల కోర్సులపై శిక్షణ, ఉద్యోగ కల్పన కోసం ఆసక్తి, అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సంబంధించిన అధికారులు తెలిపారు.

## బీర్పూర్ సబ్ సెంటర్ ను సందర్శించిన డి.ఎం. హెచ్. ఓ

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని సబ్ సెంటర్ ను జగిత్యాల జిల్లా డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమోద్ సందర్శించి రికార్డుల తనిఖీ చేశారు. సబ్ సెంటర్ల తనిఖీల్లో భాగంగా బీర్పూర్ గ్రామంలోని సబ్ సెంటర్ లో రోగుల నమోదు సబ్ సెంటర్లో ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ సబ్ సెంటర్ కు వచ్చే రోగుల యొక్క రికార్డులు సరైన విధంగా మెయింటైన్ చేయాలని తగు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్, డిస్టిక్ డిపిఎం ఓ రవీందర్, ఎన్యాకస్ నాగరాజు, డాక్టర్ రాధా, హెచ్.ఎస్ కిషోర్ పవర్, హెచ్ ఎస్ శ్రీనివాస్, హెచ్ఎస్ తార, ఎమ్మెల్యే హెచ్ పి శిరీష ,సీత, ఏఎన్ఎం కళావతి లక్ష్మీ మ్రదేవి , అల్ అశాస్ పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

**ఖుతుబొద్దీన్ పాషా**

మెట్‌పల్లి అర్బన్ ప్రభాత వార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని మెట్ పల్లి మర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామీయ మాజీ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా డిమాండ్ చేశారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు శుక్రవారం నమాజ్ అనంతరం నల్ల రిబ్బన్ ధరించి శాంతియుత నిరసన తెలిపారు. అంతకుముందు బిల్లును వెనక్కి తీసుకునేలా మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లు వల్ల ముస్లిం సమాజానికి, మస్జీద్ లకు, మదరసాలకు, ఖభరస్తాన్ లకు, ముస్లిం సమాజం యొక్క మతపరమైన స్వేచ్ఛకు నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ప్రవేశ పెట్టిందని ఈ బిల్లు వల్ల ముస్లిం సామాజిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఈ బిల్లును వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమైనారిటీ మండల అధ్యక్షులు మహమ్మద్ యాసీన్ ,అబ్దుల్ ఇమ్రాన్ మహమ్మద్ అఫ్రోజ్ మరియు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త

## ఈద్గా మైదానంలో పారిశుధ్య పనుల పరిశీలన

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపేట ఈద్గా మైదానంలో జరుగుతున్నటువంటి పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ మోహన్ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఈనెల 31న ఈద్ ఉల్‌ఫితర్ రంజాన్ పండుగ సందర్భంగా ముందస్తుగా ఈద్గా మైదానంలో పారిశుధ్య పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. రంజాన్ పండుగ రోజు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, అశోక్, నర్సయ్య, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీకి సిద్ధం

## రేషన్ షాపులకు చేరిన బియ్యం

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యాన్ని అందించాలని లక్ష్యంతో ముందడుగు వేస్తుంది ప్రస్తుతం పేదలకు పంచే దొడ్డు బియ్యం ప్రజలు వాడకపోవడంతో ఆ బియ్యం పక్కదారి పడుతున్నాయి ఈ నేపథ్యంలో సన్నబియ్యం ఇస్తే ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించినట్టు అవుతుందని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియాల్ని పేదలకు అందించాలని సంకల్పానికి శ్రీకారం చుట్టారు చొప్పదండి పట్టణంలోని గోదాంకు సన్నబియ్యం నిలువలు చేరుకోవడంతోపాటు ఈ బియ్యము చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని చొప్పదండి రామడుగు గంగాధర మండలాల పౌరసరఫరాల దుకాణాలకు చేరుకున్నాయి చొప్పదండి మండలంలో 36 షాపులు ఉన్నాయి వీటిలో తెల్ల రేషన్ కార్డులకు 2491.86 క్వింటాళ్ల బియ్యము అంత్యోదయ కార్డులకు 356.65 క్వింటాళ్ల బియ్యము కేటాయించారు 36 షాపులకు కలిపి 2848.51 క్వింటాళ్ల మంజూరు కాగా పంపిణీ చేశారు అలాగే రామడుగుమండలంలో 33 పౌరసరఫరాల షాపులు ఉండగా తెల్ల రేషన్ కార్డులకు 2316.96 క్వింటాళ్ల అంథోదయ కార్డులకు 380.10 క్వింటాళ్ల కేటాయించగా మొత్తం 2697.6 కేటాయించగా షాపులలో పంపిణీ చేశారు గంగాధర మండలంలో 38 పౌరసరఫరాల దుకాణాలు ఉండగా అంత్యోదయ కార్డులకు 251.65 క్వింటాళ్ల తెల్ల రేషన్ కార్డులకు 2477.40 క్వింటాళ్ల కేటాయించగా మొత్తం 2729.15 బియ్యాన్ని దుకాణాలకు గోదాం నుంచి పంపిణీ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నుండి సన్న బియ్యాన్ని పంపిణీ చేయాలని కృత నిశ్చయంతో ఉంది సన్న బియ్యం పంపిణీ చేయడంతో నిరుపేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ప్రైవేటు పాఠశాల విద్యార్థికి స్కూల్ ఫీజు అందజేత

మెట్ పల్లి,ప్రభాతవార్త:




పట్టణంలోని బ్రూక్లిన్ ఉన్నత పాటశాలలో 5వ తరగతి విద్యార్థినికి ఎడ్యుమార్గం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ పీజు రూ.30వేలు చెక్కును శుక్రవారం పాటశాలలో అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుమార్గం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మార్గం నాగమణి, ప్రతినిధులు గుంటుక రాజమణి, పోతని ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం ఏప్రిల్ 5 వరకు

### -ఎంపీడీవో

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని చదువుకున్న నిరుద్యోగ యువతి యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం అప్లికేషన్ చేసుకునే వారికి 21 సంవత్సరం నుండి 55 సంవత్సరాలు ఉండాలని అలాగే వ్యవసాయ రంగానికి అప్లికేషన్ పెట్టుకున్న వారికి 21 సంవత్సరముల నుండి 60 సంవత్సరముల వయస్సు ఉన్నవారు అర్హులు ఆన్లైన్లో పెట్టుకునే స్కీముల ఆధారంగా ప్రభుత్వ రాయితీ పోను మిగతావి బ్యాంకు లోను అదేవిధంగా ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకునేవారు ఏప్రిల్ 5 తో గడు ముగుస్తుందని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారు దరఖాస్తు ఫారాలను మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇవ్వాలని ఎంపీడీవో జి తిరుపతి ఒక ప్రకటన తెలిపారు .

## గల్ఫ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలి

### ప్రవాసిమిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడు రాజగౌడ్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ఎడారి దేశం అయిన దుబాయ్ లో జీవనం సాగిస్తున్న గల్ఫ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని ప్రవాసిమిత్ర లేబర్ యూనియన్ దుబాయి అధ్యక్షుడు బత్తిని రాజగౌడ్ శుక్రవారం దుబాయి నుండి చరవాని ద్వారా.. పత్రికా ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నెలలో తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్‌కు..దుబాయిలో గల్ఫ్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విన్నవించినట్లు తెలిపారు. కాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 66 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఎక్స్ గ్రెసియా వారి బ్యాంక్ ఖాతల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గల్ఫ్ కార్మికుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## పట్టణంలో గ్లోబల్ స్టార్ రాంచరణ్ పుట్టినరోజు వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



చిరంజీవి ఫాన్స్ అసోసియేషన్, ల ప్రజా సేవా సమితి అద్వర్యం లో పట్టణంలో గ్లోబల్ సార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక శ్రీ శివగాయత్రి వృధాశ్రమం లో మెగా అభిమానులు జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి, వృద్దులకు పండ్ల పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా చిరంజీవి ఫాన్స్ అసోసియేషన్ ప్రజా సేవా సమితి ఫౌండర్ మరియు అధ్యక్షులు ఎండీ పాషా (తీతి), జిల్లా వైస్ ప్రెసిడెంట్ నాగుల శ్యామ్ గౌడ్, జగిత్యాల టౌన్ ప్రెసిడెంట్ వొడ్నాల రాజేష్, డైరెక్టర్ కస్తూరి వెంకట రమణ, పెండెం గంగాధర్, మరియు అభిమానులు పాల్గొన్నారు

## ఇద్దరి కి చూపులు ప్రసాదించిన నేత్రదాత మంద చంద్రయ్య

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన మంద. చంద్రయ్య మృతి చెందగా నేత్రదానం పై అవగాహన కలిగివున్న కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ వారికి తెలుపగా ఫౌండేషన్ జాతీయ కార్యదర్శిమేర్గుభీష్మాచారి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ఆధ్వర్యంలో ఎల్‌విపి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కూతురు. సుజాత .అల్లుడు కృష్ణ మనుమలు మనుమరాండ్లకు సహకరించిన పెండం సమ్మయ్య, ఆరకాల సాగర్, బంధు మిత్రులకు సదాశయ ఫౌండేషన్ మండల అధ్యక్షులు కొండ్ర వేణు. క్యాతం మల్లేశం. బైరి వినోద్. నవీన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన సలహాదారులు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, మేర్గు సారంగం, క్యాతం వెంకటేశ్వర్లు డా. ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు. అల్లం. సతీష్ లు అభినందనలు తెలిపారు

## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం 28.న ఐదవ రోజు ప్రశాంతంగా జరిగాయి. భౌతిక శాస్త్రం పేపర్ 67 రెగ్యులర్ పరీక్ష కేంద్రాలలో మొత్తం 11855 విద్యార్థులకు గాను 11848 విద్యార్థులు హాజరయ్యారు 07 మంది విద్యార్థులు గైహాజరు రెగ్యులర్ విద్యార్థుల హాజరు శాతం 99.94 శాతం సప్లమెంటరీ విద్యార్థులకు సంబంధించిన 02 పరీక్ష కేంద్రాలలో 155 విద్యార్థులకు గాను 141 మంది విద్యార్థులు హాజరయ్యారు 90.97 శాతం హాజరయ్యారు శుక్రవారం నాడు జగిత్యాల జిల్లా విద్యాధికారి 05 పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ పరీక్షల జిల్లా సహాయ పరిశీలన అధికారి 05 పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ 16 పరీక్షా కేంద్రాలను సందర్శించినారు పరీక్షలకు ఎలాంటి ఆటకం లేకుండా ప్రశాంతంగా జరిగాయి

# పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## ఏఐసీసీ పరిశీలకులు పీసీసీ కోఆర్డినేటర్ ఓవేజ్

### గంభీరావుపేటలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సదస్సు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఏఐసీసీ పరిశీలకులు, పీసీసీ కోఆర్డినేటర్ జావేజ్ పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ హమీద్ అధ్యక్షతన శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని దత్త సాయి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఏప్రిల్ 2 నుండి రాజ్యాంగ పరిరక్షణ, రాష్ట్రీయ పాదయాత్ర పేరుతో కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త గడపగడపకు తీసుకెళ్లి, పార్టీ బలోపేత దిశగా కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ పేద ప్రజల సంక్షేమానికి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఆరోపించారు. అప్పులు కుప్పలుగా ఉన్న రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులను అధిగమించి ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము రాజ్యాంగాన్ని మార్చే విధంగా రాజ్యాంగ విలువలను అణిచివేస్తుందని మండిపడ్డారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీ కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించిందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రులైన బిజెపి



నాయకులు కేంద్రం నుండి తెలంగాణకు నయా పైసనిధులు తేలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, ప్రజల సంక్షేమానికి తీసుకుంటున్న నిర్ణయాలకు ఓర్వలేని బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీని కించపరిచే విధంగా ఎడిటింగ్ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన చేపట్టే పాదయాత్రలో ప్రతి ఒక్క కార్యకర్త ముందుండి పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అప్పుడే రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరి శెట్టి విజయ, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ అధికార ప్రతినిధి పర్ష హనుమాన్లు. బ్లాక్ కమిటీ అధ్యక్షులు దొమ్మాట నరసయ్య. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి. మండల కోఆర్డినేటర్ వెంకటస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పాప గారి రాజు గౌడ్, మాజీ సర్పంచులు అక్కపల్లి బాలయ్య, తిరుపతి గౌడ్, అంజా గౌడ్, నాయకులు పంతం సురేష్, మాజీ ఎంపీటీసీ పరిషరాములు, భూమరాజం, రాజశేఖర్, శనిగరపు శంకర్, పంతం సురేష్ లతోపాటు ఏఎంసీ డైరెక్టర్ లు వివిధ గ్రామాల పార్టీ ఇన్చార్జిలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంజారా గోర్ బోలి భాషకు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం

*,,,వీర్నపల్లి ప్రభాత వార్త*

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం అమరవీరుల స్తూపం వద్ద శుక్రవారం రోజు మండలంలోని అన్ని గ్రామాల గిరిజన ప్రజలు బంజారాల గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్ లో చేర్చడం కోసం రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా అసెంబ్లీ లో ఏకగ్రీవ తీర్మానం చేయడం తో మండలంలోని గిరిజన ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సి ఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్, నియోజకవర్గం ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి పాటసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, రాములు



నాయక్, బానోత్ రాజు నాయక్, భూక్య సంతోష్ నాయక్, మదన్, సంతోష్, హరిలాల్, లచ్చిరాం, గజన్ నాయక్, మాలోత్ ప్రకాష్ నాయక్, ప్రకాష్, లింగం, గుగులోతు శ్రీరాం నాయక్ పార్టీలకు అతీతంగా మండల గిరిజన నాయకులు అన్ని పార్టీల కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# ఓ సెస్ అధికారి నిరక్ష్యంల్లపేరుకుపోయిన

*,,,వీర్నపల్లి ప్రభాత వార్త*

మండలంలోని అడవిపదిర గ్రామంలో శుక్రవారం రోజు అధిక భకాయిలు చెల్లించమని కరెంట్ కనెక్షన్ కట్ చేయడంతో సెస్ ఆఫీస్ ముందు నిరసన చేశారు. ఈ సందర్బంగా ప్రజా సంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్, జాలపెల్లి మనోజ్ కుమార్ మాట్లాడుతూ అడవిపదిర గ్రామంలో అధిక భకాయిలు చెల్లించమని కరెంట్ కనెక్షన్ కట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు గతంలో ఓ సెస్ అధికారి ఉద్యోగ బాధ్యత నిరక్ష ్యంల్ల వల్ల మీటర్ రీడింగ్ సరిగా బిల్లు కొట్టక భాకాయిలు కురుకుపోయి భాదితులకు భారంగా మారింది దీనితో వేయిల రూపాయిలు భకాయిలు కట్టలేని పరిస్థితి లో ఉండడం తో అతన్ని సస్పెండ్ చేయడం జరిగిందని గతంలో ఈ సమస్యను పరిష్కారిస్తామని హామీని అధికారులు మరిచారని సమస్యను పరిష్కారంచకుండానే సెస్ అధికారులు ఈ రోజు ఇండ్లలో కరెంట్ కనెక్షన్ కట్ చేయడంతో అడవిపదిర గ్రామస్తులు సెస్ ఆఫీస్ ముందు నిరసనకు దిగారని వారి సమస్యలతో పాటు మండలంలో పలు గ్రామాల్లో ఇదే సమస్య ఉందని దానిని పరిష్కారించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏ ఇ కి వినతిపత్రం అందజేచేశారు ఏ ఇ స్పందించి కట్ చేసిన



కరెంట్ కనెక్షన్ పెట్టాలని సంభందింత హేల్పర్ లకు ఆదేశించారు, సమస్యను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అడవిపదిర గ్రామస్థులు రాజవ్వ, పద్మ, దేవవ్వ, పూర్ణిమ, వనిత, ఎల్లవ్వ, పుష్ప, మంజుల, రాజవ్వ, రాజవ్వ, ప్రకాష్, క్రాంతి, జాషువా, కార్తిక్, మనోభిషేక్, విష్ణు రాభిన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జూపల్లి శ్రీనివాస్ రావు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

సిరిసిల్ల పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జూపల్లి శ్రీనివాస్ రావు ఎన్నుకున్నారు. శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికలను కోర్ట్ ఆవరణలోని బార్ అసోసియేషన్ లో హోరా హోరీగా జరిగాయి. రెండవ సారి జనరల్ సెక్రటరీ గా తంగళ్ళపల్లి వెంకటి గెలుపొందారు. పలువురు బార్ కౌన్సిల్ సభ్యులు అభినందనలు తెలిపారు.

# పిల్ మాసం నుంచి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ

*భువనగిరి, మార్చి 28 ప్రభాతవార్త:*

ఏప్రిల్ నెల నుంచి రేషన్ షాపుల ద్వారా రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా రెవిన్యూ అదనప కలెక్టర్ జి వీరారెడ్డి అన్నారు. 202425 పంట కాలం లో సన్నరకం ధాన్యం క్వింటాలు ఒక్కోటికి కనీస మద్దతు ధరకు అదనంగా రూ.500/ చొప్పున బోనస్ చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వం ఇపుడు ఏప్రిల్ 2025 నుండి రేషన్ షాపులలో ఖచ్చితంగాసన్నబియ్యం మాత్రమే పంపిణీ చేయుటకు మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు.4

# సిరిసిల్ల వార్త

# కోరపల్లిలో భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి పూజలు

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*



ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే పోచమ్మ తల్లి బోనాల పండుగను కోరపల్లి యాదవ కులస్తులు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. యాదవ కులస్తుల ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే బోనాల సందర్భంగా ప్రతి ఇంటి గడప నుండి పోచమ్మ తల్లి బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ వందలాది మంది మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మ తల్లి బోనాలను నిర్వహించడం వల్ల గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండడంతో పాటు పాడిపంటలతో రైతులు ఆనందంగా ఉంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మహిళల నృత్యాలు డప్పు చప్పుళ్ల మధ్య డిజె సాంగ్ లతో నృత్యాలు చేస్తూ గ్రామంలో నడిబొడ్డున కొలువుదీరిన భూ లక్ష్మి గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకుని పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని యాదవ కులస్తుల ఆధ్వర్యంలో జరిగిన పోచమ్మ తల్లి బోనాలకు కుటుంబ సభ్యులందరూ తరలిరావడంతో పండుగ వాతావరణం నెలకొంది.

# రామన్నపేట మండల ప్రజా సమస్యలు పరిష్కారమయ్యేదాకా సిపిఎం పోరాటం ఆపదు

*రామన్నపేట, మార్చి 28 ప్రభాతవార్త*

రామన్నపేట మండలంలోని ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పోరాటం ఆపదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు.మండల సమగ్రాభివృద్ధి ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆరు రోజులుగా ఈ నెల 24 నుండి మొదలైన సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర శుక్రవారం ముగింపు సందర్బంగా వచ్చిన ప్రజా సమస్యలపై స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మండల వ్యాప్తంగా ప్రజలు, సిపిఎం శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రామన్నపేట పాత నియోజకవర్గంగా, పాత తాలూకాగా వెలసిల్లి ఇప్పుడు మండలంగా మాత్రమే ఉండి అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని గుర్తు చేశారు. నూతనంగా ఏర్పాటయ్యే నియోజకవర్గాల పునర్విభజనలో రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. శిదిలావవస్థకు చేరిన ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మారుస్తామని దశబ్ద కాలంగా ప్రభుత్వాలు చెబుతూ కాలమెల్లదీస్తు వస్తున్నాయని, కనీస సౌకర్యాలు లేవని వెంటనే నూతన భవనం నిర్మించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. వీటితో పాటు గ్రామాల్లో పేరుకుపోయిన అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేసేందుకు చొరవ చూపాలని లేని పక్షంలో రామన్నపేట మండల ప్రజలను గ్రామాల నుండి వేలాదిమందిని సమీకరించి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సిరిపురం గ్రామంలో సిపిఎం పాదయాత్ర సందర్బంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి అమలు చేయడంలో విఫలమవుతున్నారు. ఉపేందర్, బల్గురి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నగేష్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి నాగటి ఉపేందర్, నీల ఐలయ్య, సిరిపురం శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి సమయం లో నిఘా మరింత పటిష్టం

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**-అర్ధరాత్రి సమయంలో**

**జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

శాంతి భద్రతల పరిరక్షణకు గస్తీని మరింత ముమ్మరం చేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ అదనంగా నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నిన్న రాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ గారు జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల మెట్పల్లి ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థను స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... అర్ధరాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ ద్వారా ప్రజలో భద్రత భావం ను పెంపొందించడం జిల్లా పోలీసుల లక్ష్యం అని రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను నియంత్రించవచ్చు అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచడం జరిగిందని దీని ద్వారా జిల్లాలోని ప్రజలు ప్రశాంతం ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు అన్నారు.



# అందరి సహకారంతోనే బ్రహ్మోత్సవాలు విజయవంతం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి ప్రభాతవార్త:**



లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలు అందరి సహకారంతో విజయవంతం అయ్యాయని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇటీవల నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో సహకరించిన అన్నదాన దాతలకు, స్వచ్ఛంద సభ్యులకు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కి దేవస్థానం ఆధ్వర్యంలో శుక్రవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మణ్ కుమార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. గతంలో కంటే ఇటీవల నిర్వహించిన బ్రహ్మోత్సవాలు ప్రత్యేకంగా నిర్వహించడం జరిగిందని, స్వామివారి కల్యాణం మఠం స్థలంలో నిర్వహించడం తో భక్తులందరికి స్వామివారి కళ్యాణం ప్రత్యక్షంగా తిలకించే అవకాశం లభించిందని అన్నారు. వేలాదిమంది భక్తులు హాజరైనప్పటికీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. బ్రహ్మోత్సవాల్లో అన్నదాతల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం బ్రహ్మోత్సవాల్లో సేవలందించిన వారందరినీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ఈఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపు కోవాలి

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**చొప్పదండి ప్రభాతవార్త:**

ముస్లింలు అత్యంత భక్తి శ్రద్దల మధ్య రంజాన్ పండుగను జరుపుకోవాలని శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకుమండల కేంద్రంలో ముస్లిం సోదరులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం సోదరులు పవిత్ర మాసమైన రంజాన్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవడమే కాకుండా కఠిన ఉపవాస దీక్షలను పాటించడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో హిందూ ముస్లిం కుటుంబాలు సోదర భావంతో కలిసిమెలిసి ఒకే కుటుంబ సభ్యుల్లా ఉంటారని, ఇటువంటి మంచి పరిణామం దేశ సమైక్యతకు అద్దం పడుతోందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటుదన్నారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ మున్సిపల్ మాజీచైర్పర్సన్ గుర్రం నీరజ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజారాపురం చందు జిల్లా నాయకులు



పెరుమండ్ల గంగయ్య గౌడ్ ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**కోరుట్ల, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును శుక్రవారం ఏర్పాటు చేశారు. పట్టణంలోని ఏజెయం ఫంక్షన్ హాల్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా ఉండాలని కలసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కుంకుమ పూజలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం నందు వెలసి యున్న మాతా ధన లక్ష్మి దేవి సేవలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో శుక్రవారం కుంకుమార్చన మరియు లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. మాతలు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పం చారు కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ధార ఒకర్ని సెలెక్ట్ చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి అధ్వర్యంలో ఆశీర్వచనములతో సత్కరించడము జరిగి నంది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్. డాక్టర్...వడ్లగట్ట రాజఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్,..ఆలయ అర్చకుచిలుకముక్కు నాగరాజు.. మరియు మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత,.. వడ్ల గట్ట స్వాతి, భారతాల గీత, అన్నపూర్ణ, విజయ, భారతి, దేవి, ప్రణీత, మహేశ్వరి, పాల్గొన్నారు...

## నగరంలో పచ్చదనం పునరుద్ధరించడానికి చర్యలు

**పెద్దపల్లి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె.అరుణశ్రీ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం నగరంలోని పార్కులు, పట్టణ ప్రకృతి వనాలలో పచ్చదనం పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె.అరుణ శ్రీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రామగుండం నగరంలోని ఇందిరమ్మ కాలనీ, దుర్గా నగర్, గౌతమీ నగర్‌లలోని పార్కులు, పట్టణ ప్రకృతి వనాలు, మియావాకి ఉద్యాన వనాన్ని పరిశీలించారు. రామగుండం నగర పాలక సంస్థ గ్రీన్ బడ్జెట్ నిధులను సద్వినియోగం చేసుకొని నగరంలో పచ్చదనం పెంపొందించడానికి, పార్కుల నిర్వహణ పనులు అప్పగించడానికి త్వరితగతిన అంచనాలు రూపొందించి సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే నగరంలో నల్లాల ద్వారా రక్షిత మంచి నీరు ప్రతిరోజూ సరఫరా చేసే ప్రయత్నాల్లో భాగంగా భీమునిపట్నం, ఎన్టీపీసీ ప్రాంతంలో జరుగుతున్న ట్రయల్ రన్ పరిశీలించారు. భీమునిపట్నంతోపాటు హెలిప్యాడ్ ట్యాంక్, న్యూ మారేడుపాక, ఎల్కలపల్లి గేట్ ట్యాంక్‌ల పరిధిలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు అదనపు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, డిఇ షాభాజ్, ఎఇ తేజస్విని తదితరులు ఉన్నారు.

## ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించాలి

**-పోలీస్ స్టేషన్ లో విజిబుల్ పోలీసింగ్ పై దృష్టిసారించాలి**

**-జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**





**చందుర్తి మార్చి 28 ప్రభాతవార్త:**

పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు, శుక్రవారం చందుర్తి సర్కిల్ కార్యాలయం, చందుర్తి ,పోలీస్ స్టేషన్ ల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ,లింగంపేట గ్రామశివారులో ఉన్న పోలీస్ అమరవీరుల స్మారక స్తూపాన్ని సందర్శించారు, పోలీస్ స్టేషన్ లో పరిసరాలు, సిబ్బంది పని తీరు,సర్కిల్ పరిధిలో నమోదు అవుతున్న కేసులు,పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు,అక్రమ బెట్టింగ్ ,గేమింగ్ యాప్స్ అనర్ధాలపై అవగాహన కల్పించాలని, గ్రామ స్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేసుకోని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. స్టేషన్ పరిధిలో ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహనల తనిఖీలు నిర్వహించాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్ ఐ అంజయ్య, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పకడ్బందీగా యూడిఐడి కార్డుల ప్రక్రియ

**-దివ్యాంగులకు వసతులు కల్పించాలి**

**-కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,ప్రభాతవార్త:



దివ్యాంగులకు జారీ చేయనున్న యు.డి.ఐ.డి కార్డుల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు. కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని యు.డి.ఐ.డి కార్డుల వైద్య పరీక్షల విభాగాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యు.డి.ఐ.డి కార్డుల జారీలో భాగంగా వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చే దివ్యాంగులకు వసతులు కల్పించాలన్నారు. ర్యాంపు, టాయిలెట్స్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడ అవసరమైన మిషనరీ టెక్నీషియన్ల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఇదివరకే సదరం సర్టిఫికెట్ ఉన్న వాళ్లు యూ.డి.ఐ.డి కార్డుకు దరఖాస్తు చేయవలసిన అవసరం లేదన్నారు. వైద్య పరీక్షలకు హాజరు కావలసిన అవసరం లేదని తెలిపారు. సదరం లేకుండా ఉండి కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు మాత్రమే ఆన్లైన్లో లేదా మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వారికి నిర్దిష్ట సమయం, తేదీ రోజున వైద్య పరీక్షలు ఉంటాయని తెలిపారు. వైద్య పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సర్టిఫికెట్ జారీ కోసం ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ నవీన, డిఆర్డిఒ శ్రీధర్ పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘాలు పనిచేయాలి

**-సర్వసభ్య సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**

**-రైతులకు వారధిగా సహకార సంఘాలు పనితీరురైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలి**

**-సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి**

చిగురుమామిడి, ప్రభాత వార్త :

సహకార సంఘాలు రైతుల సంక్షేమానికి పని చేస్తూ రైతులకు సేవలందించాలని హుస్నాబాద్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్థ వార్షిక మహాసభ చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రబి సీజన్ లో రైతులు కష్టించి పండించిన వరి పంట తూకం వేయడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, గ్రామంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే మంత్రి దృష్టికి వెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రైతుల పరస్పర సహకారంతోనే సహకార సంఘం అభివృద్ధి చెందుతుందని, రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఇప్పటికే సహకార సంఘాల ద్వారా రైతులకు పలు సేవలు అందిస్తున్నామని, ప్రైవేటుకు దీటుగా రైతులకు పెట్రోల్, డీజిల్ అందిస్తున్నామన్నారు. రైతులకు పంట రుణాలు, విత్తనాలు, ఎరువులు, ధాన్యం విక్రయించే వరకు సంఘం ద్వారా రైతులకు సేవలందిస్తుందన్నారు. త్వరలో గోదాం నిర్మాణం ఏర్పాటుకు అన్ని రకాల



ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో రైతులకు మరిన్ని సేవలందిస్తామని చైర్మన్ రమణారెడ్డి పేర్కొన్నారు. వీలైనంత త్వరలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు కరివేద మహేందర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య, చిటుమల్ల శ్రీనివాస్, తాళ్లపల్లి తిరుపతి, పోతరవేని శ్రీనివాస్ యాదవ్, అందె స్వామి, కూతురు రవీందర్ రెడ్డి, చాడ శ్రీధర్ రెడ్డి, డిసిఒ ఆఫీస్ సీనియర్ ఇన్స్పెక్టర్ డి వనజ, సింగిల్ విండో సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటలు, వీధి దీపాలు వెలుగుతూనే ఉంటాయి

**-పట్టించుకోని గ్రామ అధికారులు**

మానకొండూర్,ప్రభాతవార్త :



మండల పరిధిలోని లక్ష్మీ మ్మపూర్ గ్రామంలోని వీధి దీపాలు గత కొన్ని రోజు లుగా 24 గంటలుగా వెలుగు తూనే ఉంటున్నాయని గ్రామ పాలన అధికారులకు పలుమార్లు తెలిపిన పట్టించుకోవడంలేదని శుక్రవారం గ్రామస్తులు తెలిపారు. లక్ష్మీ మ్మపూర్ నుండి వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి, గ్రామంలోని పలు వీధుల్లో వీధి దీపాలు వెలుగుతు నే పలువురికి దర్శనమి స్తున్నాయి. విద్యుత్ విధి దీపాలను ఉదయాన్నే నిలిపివేసి, సాయంత్రం వేళ వీధి దీపాలను వేయవలసిన సిబ్బంది పట్టించుకోవడం లేదని దీంతో గ్రామంలోని విద్యుత్ విధి దీపాలు 24 గంటలు వెలుగుతూన్నాయని, అధికారుల నిరక్ష్యం వల్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం అవుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత గ్రామ అధికారులు చొరవ తీసుకొని సమయపాలన పాటిస్తూ విద్యుత్ ను ఆదా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గంగిపల్లి గ్రామవాసి సదానందంకు డాక్టరేట్ గ్రామస్తుల అభినందనలు

మానకొండూర్ ప్రభాతవార్త:



మండల పరిధిలోని గంగిపల్లి గ్రామానికి చెందిన కే.సదానందం కు డాక్టరేట్ రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను ప్రత్యేకంగా శుక్రవారం అభినందించారు. గంగిపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కే. సదానందం చిన్నతనంలో నుండి కష్టపడి చదివి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఇటీవల గురుకుల జూనియర్ లెక్చరర్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. శాతవాహన యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ పైన సదానందం పరిశోధన గాను శాతవాహన విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ బి సురేష్ కుమార్ చేతుల మీదుగా డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టర్ ఎం సరసిజా అసిస్టెంట్ ప్రొఫెసర్ పరివేక్షణలో "సర్చ్ ఫర్ యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్, గ్రీన్ సింథసిస్ ఆఫ్ హేటిరోసైక్లిక్ కాంపౌండ్స్ " అనే శీర్షిక పరిశోధన చేసినందుకుగాను సదానందం డాక్టరేట్ పొందినట్లు తెలిపారు. గ్రామవాసి సదానందం కు డాక్టరేట్ రావడం పట్ల గ్రామస్తులు, నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. గ్రామవాసిగా పీహెచ్ డి పట్టా పొందడం పట్ల సంతోషంగా ఉందని డాక్టర్ సదానందం అభిప్రాయం వ్యక్తం చేశారు.

## నేడే సుందరగిరి అంగడి వేలం పాట

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లో శనివారం రోజున గ్రామ పంచాయతీ ఆవరణంలో ఉదయం 10 గంటలకు అంగడి వేలం పాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి గోదారి అజేయ్ కుమార్ శుక్రవారం రోజున ఒక ప్రకటన లో తెలిపారు. వీరు మాట్లాడుతూ ఒక సంవత్సర కాలం పాటు కొనసాగే ఈ గొర్రె, మేకల వారసంత వేలం పాటలో పాల్గొనదలిచిన వారు 20వేల రూపాయల డిపాజిట్ ఉదయం 10గంటల లోపే డిపాజిట్ చేసి ఉండాలని, వేలం పాటలో వారసంత కైవసం చేసుకున్న వారు సగం అమోంట్ అదే రోజు చెల్లించాలని కోరారు. వేలం పాట గ్రామ పంచాయతీ నిబంధనల మేరకు తగు అమోంట్ రానిచో వేలం పాట వాయిదా వేయడం జరుగుతుందని కార్యదర్శి తెలిపారు. ఇట్టి వేలంలో గ్రామ ప్రజలందరూ పాల్గొనాలని పంచాయతీ కార్యదర్శి కోరుతున్నారు. వేలం పాటకు సంబందించిన ఇతర పూర్తి వివరాలు అదే సమయంలో తెలుపబడునని వారు తెలిపారు.

# కరీంనగర్ వార్త

## పౌష్టిక ఆహారంతో పిల్లలు ఆరోగ్యం

**అంగన్వాడి సూపర్వైజర్ స్రవంతి**

మానకొండూర్, ప్రభాతవార్త:



మండల పరదిలోని గట్టుదుద్దునపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్ స్రవంతి మాట్లాడుతూ..బాలికల పట్ల వివక్షత చూపరాదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని, అబార్షన్ చేయించుకోవాలని ఒత్తిడి తీస్తే 1098 నెంబర్ కి కాల్ చేయాలని తెలియజేశారు. గర్భిణీ, బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. బాల్య వివాహ నిషేధ చట్టం, గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం, సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని, మహిళలు ఆపద సమయంలో ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్లైన్ 1098, వృద్ధుల హెల్ప్ లైన్ 14567, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందుగా పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నరసమ్మ, ఆశ శిరీష గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన దళిత సంఘాల నాయకులు

చిగురుమామిడి, ప్రభాత వార్త:



అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం కు సహకరించిన బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా చిగురుమామిడి మండల దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందే (మేకల) పరశురాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అందె సురేష్, సుందరగిరి రేకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్, గాదపాక సునీల్, ముల్కనూర్ మాజీ ఉప సర్పంచ్ సాంబారి బాబు, మండల జిల్లా ఎస్సీ సెల్ నాయకులు మిట్టపల్లి ఆదర్శ్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల రమేష్, మండల నాయకులు రామంచ ఖాత తిరుపతి తదితరులు కలిసి మంత్రికి శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేశారు.

# దేశంలో రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

## జై బాపు.. జై భీం.. జై సమ్‌విదాన్.. సుడిగాలిలా సన్నాహక సమావేశాలు..



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

అటు దేశంలో ఏఐసిసి అధిష్టానం, ఇటు రాష్ట్రంలో పిసిసి అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ గత నాలుగు రోజులుగా నియోజకవర్గంలో మండే ఎండలను సైతం లెక్కచేయకుండా ఐదు మండలాల పరిధిలో జై బాపు.. జై భీం.. జై సమ్‌విదాన్.. మండలస్థాయి సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం జమ్మికుంట, వీణవంక, కమలాపూర్ మండలాల పరిధిలో ప్రణవ్ సన్నాహక సమావేశాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంటలో జరిగిన సమావేశంలో ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణకు నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నదని, కొంత మంది మత శాందస్యవాదులు రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా భారతీయ జనతా పార్టీ ప్రవర్తిస్తుందని ఒడితల ప్రణవ్ నిప్పులు చెరిగారు. భారత పార్లమెంట్ సాక్షిగా బిజెపి రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ దేశాలకు అదర్శమూర్తి అయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అవమానపరిస్తే, వారిని స్మరించుకుంటూ రాజ్యాంగాన్ని రక్షించుకునేది ఒక్క కాంగ్రెస్ పార్టీ అన్న విషయం గుర్తించుకోవాలన్నారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి, రాజకీయ లబ్దిపొందడం తప్ప, దేశానికి బిజెపి పార్టీ చేసిందేమిలేదని ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి భిన్నత్వంలో ఏకత్వంలా అన్ని వర్గాల, అన్ని మతాల ప్రజలను సమదృష్టితో చూస్తూ దేశాన్ని పరిరక్షించిందన్నారు. అందరికి సమన్యాయం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానించిన బిజెపి నాయకుడు అమిత్‌షా తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని, కేంద్ర మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని ప్రణవ్ డిమాండ్ చేసారు. ఏఐసిసి పిలుపు మేరకు ఏప్రిల్ రెండు, మూడు తేదిలలో నియోజకవర్గంలో జరిగే రాష్ట్రీయ రాజ్యాంగ పాదయాత్రను నియోజకవర్గంలోని 108గ్రామాల పరిధిలో పాదయాత్ర చేపట్టామని, వాడవాడలా సంవిదాన్ కార్యక్రమాన్ని తీసుకెళ్లి విజయవంతం చేయాలని ప్రణవ్ పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగాన్ని ఏ విధంగా అవమానపరుస్తుందో.. ఎలా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందో.. ప్రజలకు తెలియజేయాలని ప్రణవ్ విజ్ఞప్తి చేసారు. బిజెపి కేవలం మతాన్ని నమ్ముకుని మతం పేరుతో రాజకీయ చేయడం తప్ప, దేశం కోసం బిజెపి ఇంత వరకు ఏం చేయలేకపోయిందని, భారత్ జూడో న్యాయ్ యాత్ర ద్వారా దేశాన్ని ఐక్యం చేసి, ఒక తాటిపైకి తీసుకువచ్చిన యువనేత రాహుల్‌గాంధీ పాదయాత్ర కృషి చేసిందని ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో జై బాపు,.. జై భీం.. జై సంవిదాన్ కార్యక్రమాన్ని గడప గడపకు సమిష్టిగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీసుకుపోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని పణవ్ ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణుల అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, మండల అధ్యక్షులు పర్శరామారావు, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొనంగంటి మల్లయ్య, దేశిని కోటి, సాయిని రవి, బొంగోని వీరన్న, రాకేష్, అనిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, మహిళా మండల అధ్యక్షురాలు పూదరి రేణుక, పిడుగు భాగ్య, తోట స్వప్న, పర్లపల్లి నాగరాజు, సజ్జు, శ్రీకాంత్, కడిపికొండ తిరుపతిరెడ్డి, పూదరి శివకుమార్, ఎన్ఎస్‌యూఐ, ఎస్సి సెల్, బిసి సెల్, మైనార్టీ సెల్, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ఘనంగా ఇఫ్తార్ విందు హజరైన కాంగ్రెస్ నేత ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



రంజాన్ పవిత్ర మాసం సందర్బంగా సీనియర్ కాంగ్రెస్ నేత, ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి మాజీ చైర్మన్ దేశిని కోటి శుక్రవారం సాయంత్రం కొత్తపల్లి మజీద్‌లోని ముస్లి సొదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఈ సందర్బంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ ముస్లిం సొదరుల సమగ్ర అభివృద్దికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, తన వంతుగా నియోజకవర్గంలోని మజీద్‌ల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. పవిత్ర రంజాన్ అత్యంత క్రమశిక్షణతో కూడినటువంటి ఉపవాస దీక్షలని, నూటి మాటలతో చెప్పడం కాదు.. ఆ కఠిన దీక్షలు ఆచరిస్తేనే ఆ విలువ తెలుస్తుందని, ముస్లిం సొదరుల ఇఫ్తార్ విందులో పాల్గొనడం తనకు సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్బంగా సీనయర్ నాయకులు దేశిని కోటి మాట్లాడుతూ ముస్లిం సొదరులకు పవిత్ర పండగ రంజాన్ మాస ఉపవాస దీక్షలు పూర్తయి ఈ నెల 31న రంజాన్ (ఈదుల్ ఫితర్) పర్వదినం ఉండడంతో ఇన్ని రోజులుగా కఠిన ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సొదరలకు దేశిని కోటి ఇఫ్తార్ విందు అందజేసారు. ఈ సందర్బంగా దేశిని కోటి ముస్లిం సొదరులతో పాటు ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. చాలా సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో హిందువులు, ముస్లింలు భాయి.. భాయి అంటూ ఒకరి పండుగలను మరొకరు గౌరవించుకుంటూ ఐకమత్యంగా ఉంటూ భారతదేశ సామరస్యాన్ని కాపాడుతున్నారని, మనమంత ఒకటేనని కోటి అన్నారు. ఇలా ప్రతి యేట రంజాన్ మాసంలో ముస్లింలు, హిందు సొదరులు కలిసి ఇఫ్తార్ ఆరగించడం సంతోషంగా ఉందన్నారు. ఇఫ్తార్ విందుకు హజరైన ప్రణవ్‌ను ముస్లిం సొదరులు తలపై టోపి తొడిగి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు ఖయామొద్దిన్, సజ్జు, రంజాన్, యాకుబ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, సుంకరి రమేష్, బొంగోని వీరన్న, గూడెపు సారంగపాణి, సాయిని రవి, పిట్టల రమేష్, లతో పాటు ముస్లిం సొదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు హజరైయ్యారు.

# కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం

## -- మండల కో ఆర్డినేటర్ బొడ్డు రాములు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ మండల కో ఆర్డినేటర్ బొడ్డు రాములు తెలిపారు. బోయినిపల్లి మండల కేంద్రంలోని చెన్నాడి రాధమ్మ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఇటీవల కాలంలో తీసుకున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన జయప్రదం చేయాలని నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిరంతరం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కూస రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్, నిమ్మ వినోద్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, కాంగ్రెస్ నాయకులు పులి లక్ష్మిపతి గౌడ్, బోలుమాల శంకర్, జంగం అంజయ్య, ఏనుగుల కనకయ్య, రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## హుజూరాబాద వార్త



# డాక్టర్ మేడిపల్లి సత్యం కు మంత్రి పదవి ఇవ్వాలి

## -- యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు దయ్యాల రాజశేఖర్



బోయినిపల్లి, ప్రభాత వార్త:

చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం కు మంత్రి పదవి ఇవ్వాలని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు దయ్యాల రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించిన ఉన్నతమైన వ్యక్తి మేడిపల్లి సత్యం అని, వారికి విద్య రంగంపై పూర్తిస్థాయిలో పట్టు ఉన్నదని, వారికి విద్య శాఖ మంత్రి పదవి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని కోరారు.

# ఘనంగా జననేత కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి జన్మదిన వేడుకలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాలలో ఘనంగా జననేత ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్స్ బుక్స్ పంపిణీ చేశారు. తదనంతరం విద్యార్థిని, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# చల్లూరు లో ఘనంగా ఇఫ్తార్ విందు

వీణవంక, ప్రభాత వార్త:



శుక్రవారం రాత్రి కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని చల్లూరు శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీధర్, ఎస్ఐ రవి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో కఠిన ఉపవాసం అనేది ముస్లీం సొదరులకే సాధ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జాఫర్, మొహం జానీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి. సాహెబ్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్, సోహెల్, హిజాజ్ పాషా, మధుసూదన్, గూడెపు సమ్మయ్య, కార్తీక్, సమ్మయ్య, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ రషీద్, తహశీల్దార్ సిబ్బంది, ఆర్ఐ లు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మే 20న ఒక రోజు టోకెన్ సమ్మె

**సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకుమే 20న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సింగరేణిలో కూడా ఒక రోజు టోకెన్ సమ్మె జరుగుతుందని, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య కోరారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం తమ హక్కులను సాధించేందుకు అనేక పోరాటాలు, సమ్మెలు చేసి 44 కార్మిక చట్టాలను సాధించుకుంటే నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ఎన్‌డిఎ ప్రభుత్వం వాటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి ఏప్రిల్ నుంచి అమలు చేసేందుకు చర్యలు తీసుకుందని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను రద్దు చేయొద్దని డిమాండ్ చేస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు కలిసి మే 20 న దేశవ్యాప్త సమ్మెకు పిలుపు నిచ్చాయని ఆయన తెలిపారు. అందులో భాగంగా సింగరేణిలో కూడా దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కార్మిక వర్గాన్ని కోరారు. దేశానికి ఆదాయం ఇస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని, దీని వల్ల దేశ ప్రజలకు, కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన అన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేయొద్దని, సింగరేణిలో నాలుగు కార్మిక కోడ్‌ల రద్దుకు వ్యతిరేకంగా, సింగరేణి సమస్యల పరిష్కారం కోసం, ఓపెన్ కాస్ట్‌లలో బొగ్గు తీసే పనిని కాంట్రాక్టుకు ఇవ్వొద్దని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లందు కోయగూడెం ఓసిపి, సత్తుపల్లి ఓసిపిలను ప్రైవేట్‌కు ఇచ్చిన వాటిని రద్దు చేసి సింగరేణికి ఇవ్వాలని, తాడిచర్ల 2, భూపాలపల్లిలోని వెంకటాపూర్ 2 గనులను వేలంలో వేయకుండా సింగరేణికి ఇవ్వాలని, మణుగూరు ఓసిపి 2ను ఎక్స్‌టెన్షన్ చేయాలని, గోలేటి 1, మాదారం 1 గనులను ప్రారంభించాలని, సింగరేణి యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన కార్మికుల డిమాండ్‌లను వెంటనే అమలు చేయాలని తదితర హక్కుల కోసం గుర్తింపు సంఘం ఎఐటి యుసితోపాటు అన్ని కార్మిక సంఘాలు కలిసి యాజమాన్యంకు సమ్మె నోటీసు త్వరలో అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, నాయకులు రంగు శ్రీను, ఎస్.వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, సయ్యద్ సోహెల్, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, పొన్నాల వెంకటయ్య, దాసరి శ్రీనివాస్, రెడ్డి వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడబ్ల్యూఎఫ్ 11వ జాతీయ మహాసభలు ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:



జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో ఐసిడబ్ల్యూఎఫ్ 11వ జాతీయ మహాసభలు ప్రారంభం అయ్యాయి. ముఖ్య అతిథులుగా సిఐటియు అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్ సెన్, ఏఐసిడబ్ల్యూఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డిడి రామానందన్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహారావుతోపాటు భారత దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి 500 మంది డెలిగేషన్‌గా పాల్గొన్నారు. సింగరేణి నుండి 30 మంది పర్మనెంట్ కాంట్రాక్ట్ కార్మికులు డెలిగేషన్‌గా పాల్గొన్నారు. రామగుండం బ్రాంచి 1 ఏరియా నుంచి ఆరుగురు డెలిగేషన్‌గా పాల్గొనడం జరిగిందని రాష్ట్ర ప్రచార కార్యదర్శి మెండె శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలోని బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఈ నెల 27 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ మహాసభలలో కార్మికుల సమస్యలపై విస్తృతంగా చర్చించి పోరాట రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు, సొంత పథకం అమలు, అలవెన్సులపై ఐటి మాఫీ, పెన్షన్, పిఎఫ్, డెసిగ్నేషన్‌లో మార్పు, ఇంక్రిమెంట్‌లో చెల్లింపు తదితర అంశాలపై పూర్తి స్థాయిలో చర్చిస్తున్నామన్నారు. అలాగే కోల్ ఇండియా సింగరేణి ప్రైవేటీకరణ రద్దు చేయాలని, తెలంగాణలోని బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలని తదితర అంశాలపై మే 20 జరుగు జాతీయ సమ్మెను కోల్ ఇండియా సింగరేణిలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్జీ 1 నుండి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహా రావు, రాష్ట్ర కార్యదర్శి మేదరి సారయ్య, ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, అన్నబోయిన శంకరన్న, వంగల శివరాం రెడ్డి, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవ అందరి బాధ్య ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సమాజ సేవ అందరి బాధ్య తని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ హను మాన్ నగర్‌లోని జనతా గ్యారేజ్ కార్యాలయంలో 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొండ్ర మాధవి స్టాలిన్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందంచే గుండెకు సంబంధించిన వ్యాధులపై శుక్రవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హాజరై ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో గుండె పోటు అనే సర్వ సాధారణమైందని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గుండెపోటుపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఈ క్రమంలో వైద్యసాయం అందించేలా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోడం ప్రవీణ్, మూకిరి రాజు, గుడెల్లి రాంచందర్, మారెపల్లి శ్రీను, తాళ్ళ నరేందర్, పాషా, శ్రావణ్, శేఖర్ తదితరులున్నారు.

# వికెపి గనిని తనిఖీ చేసిన డిడిఎంఎస్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 వకీలుపల్లి గనిని డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ మైనింగ్ బానోతు వెంకన్న శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో సర్వే మ్యాప్ ద్వారా పని ప్రదేశాలను పరిశీలించారు. బొగ్గు వెలికితీత పనులను కూడా పరిశీలించారు. అనంతరం వారు అధికారులతో కలిసి గనిలోనికి దిగి కంటిన్యూస్ మైనర్, ఎల్‌హెచ్‌డి పని స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీలో రక్షణపై అవగాహన, నైపుణ్యతను పెంపొందించడం కొరకు, రక్షణ నిర్వహణపై ప్రణాళికను తయారు చేయడంపై, సంబంధిత అధికారులకు, సూపర్వైజర్‌లకు శిక్షణను ఏర్పాటు చేయాలని సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గని ప్రాజెక్ట్ అధికారి ఎ.నెహ్రు, ఏరియా రక్షణాధికారి ఎస్.సంతోష్ కుమార్, గని మేనేజర్ రవి కిరణ్, సర్వేయర్ రహమత్ అలీ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వాలని వినతిపత్రం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మండలంలో వివిధ గ్రామాల్లోని గ్రామ పంచాయతీలో సఫాయిలుగా పనిచేస్తున్న కార్మికులకు గత నాలుగు, ఐదు నెలల నుండి జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారని, వెంటనే పెండింగ్లో ఉన్న కార్మికుల వేతనాలు విడుదల చేయాలని ఎంపీడీవో దివ్య దర్శన్ రావుకు ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవునూరు సతీష్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఆషాడం ముఖేష్, ఏదుల శంకరయ్య యాదాసి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘన సన్మానం



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించిన పోలీసు అధికారులు ఎస్ఐ సిహెచ్.చక్రపాణి, ఎస్ఐ రవీందర్ రావు, జి.రవీందర్ కుమార్, ఏఆర్ ఎస్ఐలు కె.రాజయ్య, అహ్మద్ అలీ బేగ్, హెడ్ కానిస్టేబుల్ ఎ.రమేష్‌లకు శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి, ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొవడంతోపాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించిన వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ, వ్యాయామాన్ని కొనసాగించడంతోపాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, ఎఒ శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, సూపరింటెండెంట్స్ మనోజ్ కుమార్, సంధ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం తదితరులున్నారు.

# బ్రాహ్మణకుంట చెరువు శిఖం భూమి కబ్జాపై ప్రజా భవన్‌లో పిర్యాదు

**-ఇరిగేషన్ అధికారుల తప్పుడు నివేదికలు రీ సర్వే నిర్వహించాలని డిమాండ్**

**- విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలి తప్పు చేసిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలి**

**-ఫిర్యాదు చేసిన బండారి శేఖర్**

చొప్పదండి ప్రభాతవార్త:




చొప్పదండి పట్టణ కేంద్రంలో బ్రాహ్మణకుంట కుంట చెరువు శిఖం భూమికి ఎఫ్టిఎల్, బఫర్ జోన్ చెరువు లోపలనే హద్దులు నిర్ణయించి తప్పుడు నివేదికలు సమర్పించారని ఏఐఎఫ్బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ హైదరాబాదులోని ప్రజాభవన్ లో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇరిగేషన్ అధికారులు తప్పుడు రిపోర్టులు ఇవ్వడంతో పాటు, భూ కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి ఎన్వోసీలు ఇస్తున్న నీటిపారుల శాఖ కొత్తపల్లి డివిజన్ ఏఈ రఘురామ్, డిఈ, ఈఈ లను సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు., బ్రాహ్మణకుంట చెరువు శిఖం భూమికి రీ సర్వే నిర్వహించి ఎస్టీఎల్, బఫర్ జోన్ హద్దులు నిర్ణయించాలని కోరారుఈ సందర్భంగా బండారి శేఖర్ మాట్లాడుతూ చొప్పదండిలోని బ్రాహ్మణకుంట కుంట శిఖం భూమి యథేచ్ఛగా కబ్జాకు గురవుతుందనీ అనేకసార్లు రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఇచ్చిన పట్టించుకోవడం లేదనీ పైగా భూ కబ్జాదారులకు అన్ని రకాలుగా రెవిన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు అండగా ఉంటున్నారని విమర్శించారు. బ్రాహ్మణకుంట చెరువులోనే ఎస్టీఎల్, బఫర్ జోన్ హద్దులు నిర్ణయించటం దుర్మార్గమని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా చెరువులోనే ఎస్టీఎల్, బఫర్ జోన్ హద్దులు పెట్టడం లేదనికానీ చొప్పదండి లో నీ బ్రహ్మణికుంట కు మాత్రం చెరువులో పెట్టడం సిగ్గు చెటని విమర్శించారు. నీటిపారుదల , రెవిన్యూ అధికారులు డబ్బులకు అమ్ముడు పోయారని విమర్శించారు. బ్రాహ్మణకుంట శిఖం భూమి పక్కనే పట్టా భూమి 301ని చూపుతూ దీని పక్కనే బ్రాహ్మణకుంట చెరువు శిఖం భూమి సర్వేనెంబరు 300 లో ప్లాట్ల విక్రయాలను జరుపుతున్నారని నీటిపారుదల శాఖ ఏఈ, డిఈ, ఈఈ లకు పిర్యాదు చేసిన పట్టించుకోకుండా రియల్ ఎస్టేట్ మాఫియా చేస్తున్న కబ్జాదారులతో కుమ్మక్కై ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ చెరువు శిఖంలోనే నిర్ణయించడం సిగ్గుచేటని విమర్శించారు. చెరువు శిఖం కబ్జా చేసిన కబ్జాదారులతో ఏఈ, డిఈ, ఈఈలు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. వీరు ముగ్గురు దాదాపు గత నాలుగు లేదా ఐదు సంవత్సరాల నుండి వారు చూస్తున్న ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చేస్తూ అడ్డగోలుగా ఆదాయానికి మించి డబ్బులు సంపాదించినట్లుగా ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నీటిపారుదల శాఖ నుండి ఏఈ, డిఈ, ఈఈ లు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ రిపోర్టు ఇచ్చేముందు ప్రభుత్వ నిబంధనలు ఏవి పాటించలేదని స్పష్టంగా తెలుస్తుందన్నారు.కబ్జాదారులకు రియల్ ఎస్టేట్ చేసుకునేవారికి అనుకూలంగా రిపోర్టు ఇవ్వడం జరిగిందని ఆరోపించారు నీటిపారుదల శాఖ ఇచ్చిన తప్పుడు రిపోర్టులతో కబ్జాదారులు చెరువు శిఖం భూములను కబ్జా చేస్తూ రియల్ ఎస్టేట్ చేస్తున్నారని అన్నారు. చెరువు శిఖం భూములను కాపాడాల్సిన నీటిపారుల శాఖ ఏఈ, డిఈ, ఈఈ అధికారులే కబ్జాదారులతో కుమ్మక్కై కబ్జాలకు సహకరిస్తూ రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి అన్ని రకాల సహకారాలు చేస్తున్నారు. వీరి పైన విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.చెరువు శిఖం భూమి 3 ఎకరాలు కబ్జాకు గురయింది. దీని వెనక దాదాపు 11 కోట్ల రూపాయలు చేతులు మారినట్లుగా తెలుస్తున్నది. ఏఈ, డీఈ, ఈఈపై ఎంక్వైరీ చేసి చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ లోని ప్రజాభావాన్లో పిర్యాదు చేశానని తెలిపారు. చొప్పదండి పట్టణంలోని బ్రాహ్మణకుంట కుంట శిఖం భూమికి రీ సర్వే నిర్వహించి కుంట శిఖానికి హద్దులు నిర్ణయించి, ఎఫ్ టి ఎల్, బఫర్ హద్దులు నిర్ణయించాలని, చెరువు శిఖం భూముల ఎవరైనా నిర్మాణాలు చేస్తే నిర్మాణాలను కూల్చివేయాలని, చెరువు ను కబ్జాదారుల నుండి కాపాడేందుకు పట్టణ వాసులందరూ సహకరించాలని కోరారు

# చొప్పదండి వార్త



## సిసి రోడ్ మధ్యలో ప్రమాద భరితంగా గుంత

చొప్పదండి ప్రభాత వార్త:



ప్రమాదాలు జరిగితే హడావుడిగా స్పందిస్తూ నిబంధన గుర్తు చేసుకునే అధికారులు వాటి నివారణకు ముందు మాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని పలువురు పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం అని అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోకుండా తమ బాధ్యతలను పట్టించుకోవడంలేదని బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు జిట్ట కుమార్ ఆరోపిస్తున్నారు. చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో గల మహమ్మద్ రఫీ (బ్యాండ్), శ్రీగాద గట్టయ్య ఇంటి దగ్గర పెద్ద గుంత ఏర్పడి ప్రమాదంగా మారిన పట్టించుకోవడం లేదని అన్నారు తక్షణమే ప్రమాదాలు జరగక ముందే మరమ్మత్తులు చేపట్టాలని కోరారు .

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రజా భవన్ లో శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా 81 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ్మ షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గుర్రం నీరజ పత్ర శాఖ అధ్యక్షులు నిజానపురం చందు మండల తహసిల్దార్ నవీన్ కుమార్ నాయకులు పేర్మండ్ల గంగయ్య గౌడ్ ముద్దసాని రంగన్న కట్టే కోల లక్ష్ మ్రణ్ ముద్దని తిరుపతి గౌడ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో లో వార్షిక సర్వసభ్య సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త:




పట్టణంలోనిప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో74వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు సింగిల్ విండో పర్సన్ ఇంచార్జ ముమ్మడి లక్ష మ్రణాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో 2023 24 సంవత్సరం వార్షిక నివేదికలను సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి చదివి సభ్యులకు వినిపించగా వారు ఆమోదించారు.ఈ సందర్భంగా పర్సన్ ఇంచార్జ్ లక్ష మ్రణాచారి మాట్లాడుతూ చొప్పదండి సంఘం రాష్ట్రంలోనే కాకుండా దేశంలో మంచి పేరు సంపాదించుకుందని దీనికి అభివృద్ధికి విశేషకృషి చేసిన గత పాలకవర్గాలకు అప్పులు తీసుకొని సకాలంలో చెల్లించిన రైతులకు అంకితభావంతో పనిచేసిన సిబ్బందిని అభినందించారు. 202324 సంవత్సరానికి గాను రైతులకు వాటాధనం పై 10 శాతము డివిడెండు ఈరోజు రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే సొసైటీ సిబ్బందికి ఒక నెల జీతం బోనస్ గా ఇవ్వడానికి చర్చించి ఆమోదించి తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు గుంటి మల్లయ్య, క్యాతం పురుషోత్తం, రిటైర్డ్ జిల్లా సహకార అధికారి గుర్రం ఇంద్రసేనా రెడ్డి, మాజీ డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, లంబు రాజిరెడ్డి, నాంపల్లి మల్లయ్య, దుర్గం పద్మ, బండారి మల్లయ్య, కోస్న తిరుపతి రెడ్డి సత్తు నర్సయ్య గార్లు మరియు సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మధిర సీనియర్ కళాకారులకు ఘన సన్మానం

మధిర మార్చి 28 ప్రభాతవార్త:

జాతీయరంగ స్థల దినోత్స వాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో శ్రీ సత్య సాయి నాట్యమండలి కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మధిర కు చెందిసీనియర్ కళాకారులుపుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్గడ్డం సుబ్బారావు లనుఘనంగా సన్మానించారు

## నల్ల రెబ్బలతో ముస్లింల నిరసన

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని మస్జిద్ ఆక్స లో ముస్లిం సోదరులు జుమ్మా నమాజ్ తర్వాత ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లుకు వ్యతిరేకంగా వారు నల్ల రిబ్బన్లను చేతులకు కట్టుకొని శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత గురువు ఆఫీస్ ముసబ్బిక్ అహ్మద్ బాసు మియా మస్జిద్ అధ్యక్షులు షాదుల్లా ఉపాధ్యక్షులు వస్దరాలి వలి మహమ్మద్ గౌరవ అధ్యక్షులు అహ్మద్ హుస్సేన్ కోశాధికారి నాజర్ అబ్దుల్ జలీల్ ప్రధాన కార్యదర్శి ముస్తఫా సంయుక్త కార్యదర్శి ఫయాజ్ శంషుద్దీన్ పలువురు చొప్పదండి పట్టణ ముస్లింలు పాల్గొన్నారు.

## అవగాహన ర్యాలీ

గోదావరిఖని, ప్రభాతవార్త:




గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2, 3ల ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా 5వ రోజు శుక్రవారం యూనిట్ 2 ఆధ్వర్యంలో పచ్చదనంపై యూనిట్ 3 ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల మీద అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ 2జె కిషన్ ఓజా మాట్లాడుతూ దీని వల్ల యువతో కొంత మార్పు వస్తుందని, సమాజంలో మార్పు తేవడంలో భాగస్వాములం కావడం ఎంతో తృప్తినిస్తుందని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ అభిప్రాయలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ 2 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నరేష్, యూనిట్ 3 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ సురేష్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోర్ సూపర్ మార్కెట్ ద్వారా ఉపాధి కల్పిస్తున్నాం

రీజనల్ మేనేజర్ కరణ్




పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

తెలంగాణలో మోర్ సూపర్ మార్కెట్ల ద్వారా ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలంగాణ ఏరియా రీజినల్ మేనేజర్ కరణ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం మోర్ 79వ బ్రాంచిని ఎస్ ఎఫ్ టి ప్లీజ్ పెద్ద పెళ్లిలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోర్ సూపర్ మార్కెట్ల ద్వారా ఎందరో నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మోర్ సూపర్ మార్కెట్ ద్వారా నాణ్యమైన ప్రతి ఒక్క వస్తువును అందజేయడం జరుగుతుందని, మళ్లీ చాలా గృహ ఉపయోగకర వస్తువుల్లో నిత్యావసర వస్తువుల్లో రాయితీ డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ నల్లగొండ సందీప్ మాట్లాడుతూ ప్రజలకు కస్టమర్లకు మరింత చేరువయేందుకే పెద్దపల్లిలో మోర్ సూపర్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మల్యాల రమేష్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# లంబాడా బాషను 8వ షెడ్యూల్‌లో చేర్చాలని ఏకగ్రీవ తీర్మానం చారిత్రాత్మక నిర్ణయం

కొనరావుపేట, ప్రభాతవార్త.



గోర్ బోలీ (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లోచేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మాణం చేసి కేంద్రానికి పంపడం చారిత్రాత్మక నిర్ణయమని లంబాడీస్ బంజారాల ఐక్య వేదిక రాష్ట్ర ఇన్‌ఛార్జి బానోతు నరేష్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో లంబాడీస్ బంజారాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో సుమారు 15 కోట్ల జనాభా, అలాగే రాష్ట్రంలో సుమారు 40లక్షల జనాభా కలిగి ఉన్నామని, దేశంలో700 పై బాషలు ఉన్నాయని, దానిలో కేవలం 22 బాషలు మాత్రమే షెడ్యూల్ 8లో చేర్చబడ్డాయని, షెడ్యూల్‌లో చేర్చడం వల్ల తమ సంస్కృతి, సంప్రాదాయాలు రక్షించబడుతాయని, వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, యూనవర్శిటీస్‌లో ప్రొఫెసర్లు, స్కాలర్లుగా అవకాశాలు మెరుగు పడతాయని కేవలం రెండు శాతం మాట్లాడే సంస్కృతం బాషను షెడ్యూల్ 8లో చేర్చారని, కానీ గిరిజన గోర్ బోలి బాషను విస్మరించారని, ఇప్పటికైనా కేంద్ర మంత్రుల బండి సంజయ్, కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయ్యే విధంగా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వల్య నాయక్, రాజు నాయక్, కిషన్ నాయక్, పంతులే నాయక్, ప్రకాష్ నాయక్, రాజు బల్కర్, తిరుపతి, రమేష్, మదన్ నాయక్, మోహన్, అమృతల్, పరింగి నాయక్ తదితరులున్నారు.

# జై బాపు జై బీమ్ జై సంవిదాన్ అభియాన్ సన్నాహక సమావేశం

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండల కేంద్రంలో మండల కేంద్రంలో మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో జై బాపు జై బీమ్ జై సంవిదాన్ అభియాన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసిసి కో ఆర్డినేటర్, జిల్లా ఇన్‌ఛార్జి మహమ్మద్ అవేజ్, మండల ఇన్‌ఛార్జి గడ్డం నర్సయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, మహాత్మ గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికై 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బాబా సాహేబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం కోసం దేశ వ్యాప్తంగా ప్రతి కార్యకర్త ఈ పాదయాత్రలో పాల్గొని దేశ స్వాతంత్రం కోసం, రాజ్యాంగ నిర్మాణం కోసం, కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని ప్రజలకు వివరిస్తూ, బిజెపి విభజన ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లన్న, వైస్ చైర్మన్ తాళ్ళపల్లి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శులు చందనగిరి గోపాల్, గొట్టె రుక్మిణి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్ తదితరులున్నారు.



# ఒకే దేశం... ఒకే ఎన్నికపై విస్తృత ప్రచారం

వేములవాడ, ప్రభాతవార్త.



కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని అమలు చేసేందుకు బిల్లు రూపొందించిందని, ఈ బిల్లు వల్ల దేశ ప్రగతికి కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు భాజాపా కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించాలని బిజెపి నాయకురాలు చెన్నమనేని దీప కోరారు. వేములవాడ పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జిల్లా మహిళా మోర్చ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ఒకేసారి ఎన్నికలు రావడం ఖర్చులు భారీ మొత్తంలో తగ్గించుకోవచ్చని అన్నారు. తరుచూ ఎన్నికలు రావడంతో పాలన పరమైన సమస్యలు ఉంటాయని అన్నారు. అదేవిధంగా దేశ ఆర్థిక వ్యవస్థపై భారం పడుతుందని తెలిపారు. మహిళలకు పార్లమెంట్, అసెంబ్లీలో 33శాతం రిజర్వేషన్ కేటాయించడం ఆనందదాయకమని తెలిపారు. మహిళలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, వేములవాడ అర్బన్ మండల మాజీ ఎంపిటిసి లహరిక, చందుర్తి మండల మాజీ సర్పంచ్ ప్రేమలత, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాడి వేడిగా సాగిన సింగిల్ విండో సర్వసభ్య సమావేశం

చందుర్తి,మార్చి 28: ప్రభాతవార్త:



చందుర్తి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం (ప్యాక్స్) సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది. శుక్రవారం కార్యాలయ ఆవరణలో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై వాడి వేడి చర్చ జరిగింది.కాగా గత సీఈవో అవకతవకలపై రైతులు ప్రశ్నలు లేవనిత్తారు.గత సీఈవో అవకతవకల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మండల రైతు సంఘం అధ్యక్షుడు చిలుక పెంటయ్య పాలకవర్గ సభ్యులను కోరారు. 51 ఎంక్వయిరీ పేరుతో జాప్యం చేయకూడదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అనంతపల్లి గ్రామానికి చెందిన రైతు గసికంటి మల్లయ్య మాట్లాడుతూ లోన్ చెల్లింపు డబ్బులను నమోదు చేయకుండా గత సీఈవో అవినీతికి పాల్పడ్డారని దీంతో రెండు లక్షల రుణమాఫీ జాబితాలో తన పేరు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డైరెక్టర్ అంచె శ్రీహరి రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్యాక్స్ ద్వారా నిర్వహించేందుకు పాలకవర్గం ఆమోద తీర్మానం చేసి అధికారుల దృష్టికి చేరవేయాలన్నారు.రుణమాఫీ పలు అంశాలపై తీర్మానాలు జరగగా రైతులను ఉద్దేశించి మాట్లాడిన చైర్మన్ తిప్పని శ్రీనివాస్ ఒక్కసారిగా భావోద్వేగానికి లోనయ్యారు, రైతుల సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తామన్నారు, రెండు లక్షల పైబడి రుణాలున్న రైతులకు రుణమాఫీ వచ్చే విధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తామన్నారు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మార్త సత్తయ్య మాట్లాడుతూ సహకార సంఘంలో నష్టపోయిన రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవలసిన బాధ్యత పాలకవర్గ సభ్యులదే అన్నారు, వ్యక్తిగత రుణాలు తీసుకొని రుణాలు చెల్లించని వారిపై చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సీఈవో శ్రీ వర్ధన్, సంఘం డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 17న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:

లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన సౌజన్యంతో ఏప్రిల్ 17న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి అధ్యక్షుడు లయన్ నార్ల ప్రసాద్, కార్యదర్శి లయన్ మామిడిపెల్లి శ్రీధర్, కోశాధికారి లయన్ కోదాటి ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. అడ్డగుంటపల్లిలోని ఆర్యవైశ్య భవన్‌లో ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు ఈ శిబిరం జరుగుతుందని తెలిపారు. ఈ కంటి ఆపరేషన్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9052290999, 9849427558, 9701348999 నెంబర్‌లకు సంప్రదించాలని సూచించారు.

# వేములవాడ వార్త

## ప్రభుత్వ పాఠశాలలో పేపర్ బ్యాగుల తయారీ



చందుర్తి మార్చి 28 ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నివారణలో భాగంగా చందుర్తి మండలంలోని జోగాపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వ్యర్థ పేపర్లను వినియోగించి పేపర్ బ్యాగులు, పేపర్ ఫైల్ తయారుచేయడంలో విద్యార్థులకు ఉపాధ్యాయులు మేడికాల అంజయ్య రెండు రోజులు శిక్షణనిచ్చాడు. విద్యార్థులు పలు రకాల బ్యాగులు, వివిధ రకాల పత్రాలు భద్రపరచుకోవడానికి పేపర్ ఫైల్లను తయారు చేసి ప్రదర్శించారు. తమ గ్రామంలో ప్లాస్టిక్ బదులుగా పేపర్ బ్యాగ్ లు , పేపర్ ఫైల్ వాడతామని చెప్పా రు. శిక్షణను అందించిన ఉపాధ్యాయుడు అంజయ్య మాట్లాడుతూ త్వరగా మట్టిలో కలిసిపోయో పేపర్ బ్యాగ్ లు పర్యవరణానికి ఎంతో మేలు చేస్తాయని వీటి తయారికి ఎలాంటి ఖర్చు ఉండదని విద్యార్థులకు అవగాహన కల్పించారు, భావితరాలకు కలుష్య రహిత సమాజాన్ని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించవచ్చన్నారు. ప్లాస్టిక్ వలన మన దేశంలో ప్రతి యోట లక్షలాది మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని, ప్లాస్టిక్ వాడకం తగ్గించి, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా త్వరగా మట్టిలో కలిసి పోయో పేపర్ బ్యాగ్ లు,జూట్ , బట్ట సంచులను విరివిగా వాడాలని అంజయ్య పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా శిక్షణనను అందించిన ఉపాధ్యాయుడు అంజయ్యను ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రాజు, ఉపాధ్యాయులు జావీద్, మహేశ్, శ్రీనివాస్ , పద్మ, నర్సయ్య లు అభినందించారు.

## సెర్ప్ సిసి శ్రీనివాస్ కు ప్రశంస పత్రం

ఓదెల ప్రభాత వార్త:



గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థలో పనిచేసే ఉద్యోగులకు రానున్న రోజుల్లో సంస్థను మరింత ముందుకు తీసుకెళ్ళటకు పలు ప్రత్యేక రంగాలపై ప్రత్యేక శిక్షణను హైదరాబాదులో నిర్వహించారు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ( సెర్ప్) రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో మహిళా సభ్యులను వారు స్వంతహాగా గ్రామీణ ప్రాంతాలలో కుటీర పరిశ్రమలు మరియు చిన్న పాటి సంస్థలను లేక సేవా కార్యక్రమాలను చేసే విధంగా వారికి అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకొని పరిశ్రమలను ఏ విధంగా ప్రారంభించుకోవాలి అనే అంశం మీద సెర్ప్ సీఈఓ నిర్ణయించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ఇద్దరు ఏపిఎం లు ఇద్దరు సీసీలను ఎంపిక చేసి వారికి హైదరాబాద్ యూసుఫ్ గూడ లో ఉన్నటువంటి దేశంలో ఒకటైన ఎన్ఐఎంఎస్ఎంఈ శిక్షణ కేంద్రంలో ఐదు రోజుల శిక్షణను ఇప్పించవ్వడ జరిగింది. పెద్దపెల్లి జిల్లా నుండి సీసీలు మారెల్లశ్రీనివాస్, రాజ్ కుమార్, ఏపిఎంలు పోచం, గీత లను ఎంపిక చేసినారు శిక్షణ చివరి రోజున ప్రశంస పత్రాన్ని నాన్ ఫామ్ డైరెక్టర్ జాన్సన్ ప్రశంస పత్రాన్ని అందజేశారు రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూల సంస్థను మరింత అభివృద్ధి చేసే దశలో ముందడుగు వేస్తున్న తరుణంలో రానున్న రోజుల్లో మరింత ముందుకు సాగుతున్న వ్యవస్థలో భాగంగా ఈ శిక్షణ ఎంతో ప్రాముఖ్యతతో చోటుచేసుకుందని శిక్షణకు వెళ్లిన పెద్దపల్లి జిల్లా ఓదెల మండల సెర్ప్ సంస్థ సీసీ మారెళ్ళ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈనెల 24 నుండి శుక్రవారం వరకు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రభుత్వం అధికార యంత్రాంగం తమకు సంస్థ ముందడుగు వేయుటకు మార్గం చూపుటకు ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా విలేకరులకు ఆయన తెలిపారు

# ఓసిపి2 గనిని సందర్శించిన డైరెక్టర్ ఆపరేషన్స్

రామగిరి ప్రభాతవార్త:



రామగుండం3 ఏరియా లోని ఓసిపి2 ఉపరితల గనిని శుక్రవారం డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్య నారాయణ సందర్శించారు. రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఇతర అధికారులు సన్మానించి స్వాగతించారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఉపరితల గని యొక్క ఉత్పత్తి, రవాణా, యంత్రాల వినియోగం తదితర వివరాలను తెలుసుకొన్నారు. తదుపరి వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. యంత్రాల వినియోగంతో పాటు నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు రూపొందించిన ప్రణాళికలు, తీసుకొంటున్న భద్రతా చర్యలను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు డైరెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ రోజు వారీ నిర్దేశిత మట్టి వెలికితీత, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని, యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేయాలని, వేసవి కాలంలో పెరుగనున్న ఉష్ణోగ్రతలకు అణుగుణంగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వారితో పాటు ఎస్వోటుజిఎం, ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.రఘుపతి ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, అధికారులు కోల శ్రీనివాస్, రవీందర్, శ్యామల తదితరులు ఉన్నారు.




## 12 ఏళ్లుగా పంటలకు సాగునీరు అందిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు
- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం

ముత్తారం, ప్రభాతవార్త:



12 ఏళ్లుగా ముత్తారం మండ లంలోని రైతాంగానికి శ్రీపాద సాగర్ ప్రాజెక్ట్ 2 టిఎంసి నుంచి సాగునీరు అందించడం జరుగు తుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం అన్నారు. మండ లంలోని మచ్చుపేట, మైదంబండ, హరిపురం, కేశనపల్లి, దరియాపూర్, అడవీ శ్రీరాంపూర్ గ్రామాలకు సాగు నీరు అందించాలని గత నెల రోజుల క్రితం రైతులు మంత్రి శ్రీధర్‌బాబును కోరగా, స్పందించిన మంత్రి రైతుల పంటల పొలాలకు సాగునీరు అందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అప్పటి నుంచి నిరంతరంగా 30 రోజులుగా సాగునీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. దీంతో రైతుల పంటలు ఎండిపోకుండా సకాలంగా పంటలు పండుగుతున్నాయని ఈ సందర్భంగా రైతులు ఆనందం వ్యక్తం చేసి మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులలో దాగిన ప్రతిభను వెలికి తీయాలి

-విద్యార్థులు క్రమశిక్షణతో పాటు విద్యను నేర్చుకోవాలి

-అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల శివవీధి

. ఎలిగెన్స్ పాఠశాల వార్షికోత్సవ సంబరాలు

-కళా విశిష్టతను చాటి చెప్పిన అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్

-జగిత్యాల డిఎస్పి రఘు చందర్ ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:









విద్యార్థులకు చేయూతనందించాలని , విద్యలో రాణించడానికి తగిన ప్రోత్సాహకాలు అందించి వారిని అగ్రగామిగా నిలిపే బాధ్యతను తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పాటు నిర్వర్తించి సమాజాభివృద్ధికి చేయుతనివ్వాలని జగిత్యాల డిఎస్పి డి.రఘుచందర్ , అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు .జగిత్యాలలోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో శుక్రవారం"ఎలిగెన్స్" పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... ప్రారంభానికి ముందు వారు చదువుల తల్లి జ్ఞాన సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను అట్టహాసంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ విద్యార్థులు విధేయత, ఆప్యాయత, ప్రేమ అనురాగాలను పెంపొందించుకోవాలి అని మరియు పాఠ శాలలో క్రమశిక్షణతో పాటిస్తూ విద్యను నేర్చుకోవాలని సూచిస్తూ ఉపాధ్యాయులు బోధించిన విధానాలను క్రమం తప్పకుండా పాటించి నట్లయితే తప్పని సరిగా విజేతలుగా వ ా ం ` త ా ం ` ని చెప్పారు.తల్లిదండ్రులు సైతం విద్యార్థులతో ఆప్యా యతతో మెదలుతూ వారిలో దాగి వున్న ప్రతిభను ఉపాధ్యా యులతో కలిసి వెలికి తీయడానికి కృషి చేయాలని చెప్పారు. నేడు ప్రపం చంలో అనేక సాంకేతిక మా ర్పులు చోటు చేసుకుం టున్నాయని ఈ మార్పులకు అను గుణంగా విద్యార్థులను తయారుచేసి సమాజా భివృద్ధికి చేయూత అందించే విధంగా ప్రోత్సాహం అందించాలని తెలిపారు.అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో అమలు పరుస్తున్న వివిధ విద్యా విధానాలు మరియు ప్రోత్సాహకాలు అందించే ప్రక్రియ చాలా విశిష్టమైనదని మరియు ఇతర విద్యా సంస్థలకు చాలా ఆదర్శనీయమని డా.వి. నరేందర్ రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినం దించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధి.నేత డా.వి. నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యారంగా అభివృద్ధికై అల్ఫోర్స్ ఎనలేని కృషి చేస్తున్నదని మరియు పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రోత్సాహకాలను అందించడంతో పాటు చదువు కావలసిన వనరులను అంతర్జాతీయ ప్రమాణాలు పాటిస్తూ అందజేస్తూ విజేతలుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. విద్యార్థులందరూ లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆన్లైన్ ఆప్స్ కు దూరంగా ఉండి చదువు పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహించి విజేతలుగా ఉండి తల్లిదండ్రులకు బాసటగా నిలవాలని చెప్పారు కార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయ మూర్తిని కలసిన బార్ అసోసియేషన్ సభ్యులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఈ వి వేణుగోపాల్ ను జగిత్యాల బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా జగిత్యాల బార్ అసోసి యేషన్ కార్యవర్గం, క్యాంటీన్ శంకుస్థాపనకు ఆహ్వానించారు .ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ జగిత్యాల అధ్యక్షులు డబ్బు లక్ష ్మణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూమి రమణ కుమార్, సంయుక్త కార్యదర్శి జున్ను రాజేందర్, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శి కొత్తపెల్లి గంగారాజం న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పదవి విరమణ సహజం

ఎంఈఓ నరేంద్ర చారి

ప్రభాతవార్త ఎలిగేడు:



ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ పొందడం సహజమని ఎలిగేడు ఎంఈఓ నరేంద్ర చారి కాంప్లెక్స్ హెచ్ఎం దేవేం దర్రావులు అన్నారు శుక్రవారం ఎలిగేడు మండలం రేకల్దేవ్పల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయుడు పదవి విరమణ చేయడంతో పాఠశాలలు సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన రవీందర్రావు దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు తన సర్వీస్ లో ఎంతో మంది విద్యార్థులకు విద్యను బోధించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు రవీందర్ రావు అని పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో సుల్తాన్పూర్ రేకలదేవ్పల్లె ప్రధానోపాధ్యాయులు అప్పిడి సంతోష్ రెడ్డి వేణు కుమార్ లతో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మిత్ర బృందం డేనియల్ రఘు కిషోర్ మధు సిఆర్పి లక్షీ ్మనారాయణలు పాల్గొన్నారు

## తొలగించబడ్డ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

టిఆర్ఎస్(డి) పార్టీ యూత్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఈదునూరి నర్సింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని సింగరేణి మెడికల్ కళాశాలలో కాంట్రాక్టు పద్ధతిన సెక్యూరిటీ, సానిటేషన్, సూపర్వైజర్స్‌గా పనిచేస్తున్న పదిమంది కార్మికులు, మహిళా కార్మికులను అకారణంగా తొలగించారని, వెంటనే వారిని విధులలోకి తీసుకోవాలని తెలంగాణ రక్షణ సమితి టిఆర్ఎస్(డి) యూత్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఈదునూరి నర్సింగ్ డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న పదిమంది కాంట్రాక్టు కార్మికులకు ఎలాంటి సంజాయిషీ నోటీసులు ఇవ్వకుండా, చేసిన పని దినాలకు కనీసం జీత భత్యాలు కూడా చెల్లించకుండా అకారణంగా తొలగించడం దురదృష్టకరమని అన్నారు. మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న ఆయా సిబ్బందికి, కార్మికులకు జీవో ప్రకారం సరైన వేతనాలు ఇవ్వకుండా, వెట్టి చాకిరి, ఆర్థిక శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు కార్మికులందరికీ ఈ ఎస్ఐ కార్డులు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు.

## శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి జాతర వేలం పాట

జూలపల్లి,ప్రభాతవార్త:

శ్రీ యోగానంద లక్షీ ్మ నరసింహస్వామి దేవస్థానం పెద్దాపూర్ 2025 సంవత్సరం జాతర సందర్భంగా శుక్రవారం రోజున వేలం పాటలు నిర్వహించారు.వేలముల ద్వారా వచ్చిన ఆదాయం.1, లడ్డు పులిహో!!ర 1,62,000కొబ్బరికాయలు 70,000తైబజాం 31,500కొబ్బరి ముక్కలు పోగు చేసుకొను హక్కు 36,000కూల్ డ్రింక్స్ (శీతలపానియలు) 8,500మొత్తం 3,08,000శ్రీ లక్షీ ్మ నరసింహస్వామి దేవస్థానం పెద్దాపూర్. ఆలయ ఈవో బొడుక సదయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ దేవస్థాన కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## ప్రభుత్వ విప్ అడ్లూరి

గొల్లపల్లి ప్రభాతవార్త :

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపల్లి మండలలోని గోవింద పల్లెలో రంజాన్ ఉపవాస మాసం సందర్భంగా ప్రభుత్వం తరఫున ముస్లిం లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం శుభాకాంక్షలు తెలిపారు. రాజీవ్ యువ వికాసంలో తమకు అవకాశం కల్పించాలని మసీదులకు నిధులు కేటాయించాలని ఇమాములకు ప్రభుత్వం ఇచ్చే గౌరవ వేతనాన్ని పెంచాలని ఈ సందర్భంగా ముస్లింలు విజ్ఞప్తి చేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ చైర్మన్ చిత్రూ, తహసిల్దార్ వరందన్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, ఆర్ఐలు జీవన్, అనూష కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ధర్మపురి మండల పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, వెల్గటూర్ శైలేందర్ రెడ్డి, పెగడపెల్లి



బుర్ర రాములు గౌడ్, రాపల్లి గంగన్న, కట్ట లక్ష్మణ్ రావు, పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, నల్ల విక్రమ్ రెడ్డి, ఆవుల ప్రవీణ్, రామడుగు తిరుపతి, మాజీ సర్పంచులు, మైనార్టీ సెల్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాడీ ఫ్రీజర్ (శవపు శీతల పెట్టే)ని వితరణ చేసిన రాపోలు శ్రీనివాసరావు

ఎండపల్లి, ప్రభాతవార్త:





ప్రజల అవసరార్థం, మరణించిన వారి కోసం రాపోలు శ్రీనివాస రావు వారి కుమారుడు దివంగత రాపోలు సాయి దీప్ రావు స్మారకార్థం బాడి ఫ్రీజర్ (శవపు శీతల పెట్టే నుతన సొంత నిధులతో శుక్రవారం రాపోలు శ్రీనివాసరావు తల్లి శ్యామల దేవి చేతుల మీదుగా, మండల తహసీల్దార్ కడార్ల రవికాంత్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, నాయబ్ తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ సమక్షంలో గుల్లకోట గ్రామ పంచాయతీ కార్యాలయానికి వితరణగా అంద జేశారు, అనంతరం శ్యామలదేవికి అధికారులు గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలువురు మాట్లాడుతూ దాత రాపోలు శ్రీనివాస రావు ను అభినందిస్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడానికి మరింత మంది ముందుకు వచ్చి పేద ప్రజల అవసరాలు తీర్చడానికి దోహదపడే కార్యక్రమాలను చేయాలని ఆకాంక్షి ంచారు. మరణించిన తమ కుటుంబ సభ్యుల కోసం ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ కడార్ల రవికాంత్, నాయబ్ తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ కారోబార్ రామగిరి వెంకటేష్ మాజీ సర్పంచ్ సింహాచలం జగన్ మాజీ ఉపసర్పంచ్ బిసగొని శ్రీనివాస్ గొల్లపెల్లి మల్లేశం గౌడ్ అమరగొండ సత్యనారాయణ గౌడ్ గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపెల్లి సత్యం గౌడ్, ఉపాధి హామీ సహాయకులు పొన్నం రాజయ్య పొన్నం నరేష్ గుండ గంగయ్య మూల ప్రశాంత్ బైరి రాజేశం గోనె మల్లేశం దావుల రాజ్ కుమార్ మేరుగు తిరుపతి గొల్లపెల్లి శంకరయ్య గొల్లపెల్లి శ్రీనివాస్ గొల్లపెల్లి రాజు వేణుమాధవ్ జాగిరి మహేష్ చీకటి శ్రీనివాస్ అమరగొండ శ్రీనివాస్ కడమండ ప్రేమ్ కుమార్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

గొల్లపల్లి ప్రభాతవార్త :



మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఎస్సీ వర్గీకరణ ను అనుసరించి మాదిగ సామాజిక వర్గానికి మంత్రి పదవి కేటాయించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ముల్కల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో భాగంగా మాదిగ సామాజిక వర్గానికి మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్న ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి కేటాయింపులో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. 25 సంవత్సరాల నుండి పార్టీ కోసం ఎన్నో కష్టనష్టాలను ఓర్చి ధర్మపురి నియోజకవర్గంలో ని ప్రజలకు అందుబాటులో ఉంటా, కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ పార్టీ కోసం పనిచేశారని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా పార్టీకి, ప్రభుత్వ విప్పుగా ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి కేటాయించి మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కోరారు. మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్, గొల్లపల్లి అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు చెవుల మద్ది విక్రం పాల్గొన్నారు.

# నవోదయలో క్రీడా సాంస్కృతిక దినోత్సవ వేడుకల

## -పాల్గొన్న రూరల్ ఏసిపి శుభం ప్రకాష్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోనిపి ఎం శ్రీ స్కూల్ జవహర్ లో స్పోర్ట్స్ డే అండ్ కల్చరల్ డే నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా కరీంనగర్ రూరల్ ఏసిపి ఎన్ శుభం ప్రకాష్ చొప్పదండి సీఐ కె ప్రకాష్ గౌడ్ ఎస్సై సురేందర్ ఈ అన్యువల్ స్పోర్ట్స్ డే అండ్ కల్చర్ డే లో పాల్గొన్నారు. ఏసిపిఎన్ శుభం ప్రకాష్ దీపజ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు విద్యార్థులతో వాలిబాల్ మ్యాచ్ ప్రారంభించి తను కూడా విద్యార్థులతో కాసేపు వాలీబాల్ ఆడడం ఆడారుతర్వాత విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్ సర్టిఫికెట్స్ అందజేశారు ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రశంసిస్తూ ప్రసంగించారు తర్వాత విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షి ంచారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి మంగతాయారు వైస్ ప్రిన్సిపాల్ బ్రహ్మానంద రెడ్డి నవోదయ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి అగ్ర నాయకత్వం తీరు మారకుంటే మూల్యం చెల్లించక తప్పదు

## -కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



బిజెపి పార్టీ అగ్ర నాయకత్వం తమ తీరును మార్చుకోకుంటే భారీ మూల్యం చెల్లించక తప్పదని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ మేరకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ పరిరక్షణకై నిర్వహించే "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" యాత్ర మండల సన్నాహక సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల, అంబేద్కర్ పట్ల కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా సహా బిజెపి నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై నిరసనగా కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతీ గడపగడపకి ఈవిషయాన్ని తీసుకెళ్లి దేశాన్ని ముక్కలు చేయాలన్న ఆలోచన బిజెపి నాయకుల ఆలోచన విధానాన్ని, వారు దేశ భద్రతపై చేస్తున్న అంతర్గత దాడిని వివరించాలన్నారు. మండల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు పాదయాత్రలో పాల్గొని రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు జిల్లా నాయకులు పెరుమండ్ల గంగయ్య గౌడ్ నాయకులు ముద్దంతిరుపతి గౌడ్ ముద్దసాని రంగన్న కోరేటి డేవిడ్ కులమల్ల రాజశేఖర్ కడారి శంకర్ తోడేటి సాగర్ కాంగ్రెస్ నేతలు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా పోలోజు శ్రీనివాస్‌నియామకం

ఎండపల్లి, ప్రభాతవార్త:



జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య సూచనల మేరకు, రాష్ట్ర అధ్యక్షు నీలం వెంకటేశం ఆదేశాల ప్రకారంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన పోలోజు శ్రీనివాస్ ను నియమిస్తూ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్షీ ్మనారాయణ నియామక ఉత్తర్వులు అందజేశారు. విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన పోలోజు శ్రీనివాస్ వివిధ సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములై, బీసీలను చైతన్య పరుస్తూ, వివిధ బీసీ ఉద్యమాల్లో పాల్గొన్నందుకుగాను పోలోజు శ్రీనివాస్ ను ఎండపల్లి మండల అధ్యక్షునిగా నియమించినట్లు ముసిపట్ల లక్షీ ్మనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలోజు శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నా నియమకానికి సహకరించిన ముసిపట్ల లక్షీ ్మనారాయణకు కృతజ్ఞతలు తెలిపుతూ, ఎండపల్లి మండలంలో అన్ని బీసీ కులాలను కలుపుకొని సామాజిక వర్గాన్ని చైతన్యవంతులను చేయుటకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

మేడిపల్లి /భీమారం, ప్రభాతవార్త:

మేడిపల్లి, భీమారం మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో నూతన సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి రూ. 91 లక్షల ఈజీఎస్ నిధులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. మేడిపెల్లి మండలానికి రూ.66లక్షలు భీమారం మండలానికి రూ. 25 లక్షలు నిధులు విడుదలకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు మండల ప్రజలు నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు..

# పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు అందించాలి

**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
**-జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.:







పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ జాబితా సవరణ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు . సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు, జే. అరుణ శ్రీ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కంటే నిర్వహించిన ఎన్నికల కంటే మెరుగ్గా రాబోయే రోజుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు, అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాల పట్ల ప్రతి ఒక్క సిబ్బంది అవగాహన కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ పాత్ర పట్ల , విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య, సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలి

**-రుణాల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేయాలి**
**-కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,ప్రభాత వార్త:

జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను 150కి పెంచుతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ సమీక్ష సమావేశం నగరంలోని స్వశక్తి భవన్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను 49 నుండి 150 కి పెంచుతున్నామని తెలిపారు. కొనుగోళ్ల పట్ల ఏపీఎంలు, సెంటర్ ఇన్చార్జులు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఏఈవోలు, ఏపీఎంలు, సెంటర్ ఇన్చార్జిలకు కొనుగోళ్ల అంశంలో మండలాల వారీగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. తేమ యంత్రాలు సమకూర్చాలని, రైతులకు అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు నమోదు ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ధాన్యం రకాలు, నిర్దిష్ట ప్రమాణాలు తెలియజేసే బ్యానర్ని కొనుగోలు కేంద్రాల వద్ద ప్రదర్శిం చాలని సూచించారు. వచ్చే ఏడాది స్త్రీనిధి రుణాలకు సంబంధించి భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అర్హత ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందజేయాలని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలను పెంచాలని సూచించారు. లింకేజీ రుణాల నివేదిక ప్రతిరోజు పంపించాలని



అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు లోన్ బీమాకు సంబంధించిన క్లైమ్ ప్రతిపాదనలు ఎప్పటికప్పుడు పంపించాలని అన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ సిద్ధం చేసే అంశాన్ని చర్చించారు. ఈ సమా వేశంలో డిఆర్డిఓ శ్రీధర్, అడిషనల్ డి ఆర్ డి ఓ సునీత, డీపీఎంలు ప్రవీణ్, తిరుపతి, స్త్రీనిధి అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

## పిసిపిఎన్డిటి అడ్వైజరీ కమిటీ సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో పిసిపిఎన్డిటి అడ్వైజరీ కమిటీ సమావేశం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికాంరిని డాక్టర్ జి.అన్న ప్రసన్న కుమారీ అధ్యక్షతన జరిగింది. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని స్క్యానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ టీమ్ సభ్యులు తనిఖీ నిర్వహించారని అన్నారు. జిల్లాలో (31) స్కానింగ్ కేంద్రాలకు గాను 30 స్కానింగ్ కేంద్రాలను తనిఖీ నిర్వహించారని, ఇందులో ఒక స్కాన్ సెంటరు సీజ్ చేయడం జరిగిందని అన్నారు. 15 కేంద్రాలకు నోటీస్లు జారీ చేశామని తెలిపారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టంను పకడ్బందీగా అమలు చేయుచున్నందుకు అడ్వైజరి కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ (యంహెచ్ఎన్) డాక్టర్ వి.వాణిశ్రీ, గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీదేవి, పిడియాట్రిషియన్ డాక్టర్ రవీందర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కె.రాజగోపాల్ తదితరులున్నారు.

## ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి మార్చి28 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆది శ్రీనివాస్ ఖర్జూర తినిపించి ఉపవాసాన్ని విడిపిం చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతికగా నిలుస్తాయని పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకగ నిలుస్తాయని పేర్కొన్నారు, రంజాన్ మాసంలో ముస్లింలు పవిత్రంగా ఉంటూ ప్రార్ధనలు చేయడం శుభపరిణామం అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చే లకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, నాయకులు పులి సత్యం గౌడ్, పొద్దుపొడుపు లింగారెడ్డి, ఎనగంటి శంకర్ ముస్లిం నాయకులు సలీం, హైమద్, కరీం, పాషా తోపాటు పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు,

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్ తండ్రి కొట్టే మల్లయ్య పటేల్ మృతి చెందడంతో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో కొట్టే అశోక్ సోదరుడు చందు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు పెరుమండ్ల గంగయ్య గౌడ్ ముద్దం తిరుపతి గౌడ్ పలువురు కాంగ్రెస్



నాయకులుపలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఆపదలో కూడా అందని వైద్యం

**- వైద్యుల నిర్లక్ష్య వైఖరిపై మండిపడుతున్న ప్రజలు**

కొనరావుపేట, ప్రభాతవార్త.




కొనరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపదలో కూడా వైద్యం అందడం లేదు. రాత్రి సమయంలో వరి పొలంకు నీరు పెట్టడానికి వెళ్లిన రైతు పని గంగారాంకు తేలు కుట్టడంతో అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే నైట్ డ్యూటీ స్టాఫ్ స్పందించకుండా డోర్ తీయకపోవడంతో రైతును జిల్లా ఆసుపత్రికి తరలించారు. స్పందించిన జిల్లా ఆసుపత్రి వైద్యులు రైతుకు చికిత్స చేస్తున్నట్లు తెలిసింది. ఆపదలో వచ్చిన వ్యక్తికి వైద్యం అందించకుండా కొనరావుపేట ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం చేయడంపై మండల ప్రజలు మండిపడుతున్నారు. మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండగా, ఆపద సమయంలో అందని ద్రాక్షలా మిగిలిపోయిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. వైద్యుల నిర్లక్ష్య వ్యవహార శైలిపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ముస్లిమ్ సోదర సోదరీమణుల పవిత్ర పండుగ రంజాన్

**ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలోని మసీదులో అలాగే గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం ప్రజల పవిత్ర పండగైన రంజాన్ ను పురస్కరించుకొని శుక్రవారం రోజున సాయంత్రం జూలపల్లి మండలానికి సంబంధించిన మైనారిటీ సోదరులకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఆధ్వర్యంలో అధికారిక ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది.పవిత్ర రంజాన్ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మైనారిటీ సోదర,సోదరీమణులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ప్రెసిడెంట్ నన్నే సాహెబ్, వైస్ ప్రెసిడెంట్ ఎండి.అంకూస్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మస్రత్,పుల్లూరి వేణుగోపాల్ రావు, లోక జలపతి రెడ్డి,బొజ్జ శ్రీనివాస్, దారబోయిన నర్సింగ్ యాదవ్, కొమ్ము పోచాలు,బండి స్వామి, పొట్యాల శంకర్,ఈర్ల స్వామి,సిరికొండ కొమురయ్య,కూసుకుంట్ల రాంగోపాల్ రెడ్డి,లాల్ మహమ్మద్, అక్రమ్ హుస్సేన్,హుస్సేన్,గౌస్ పాషా,ఫాజులుల్లాహ్,ఫకీర్ ముహమ్మద్,ఎండి.అత్తిక్ పాషా,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 99.9శాతం మంది విద్యార్థులు హాజరు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో శుక్రవారం జరిగిన భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 99.9శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భౌతిక రసాయన శాస్త్రం!! పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 11 సెంటర్లను, జిల్లా లెవెల్ అబ్జర్వర్ 1 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 1 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 2 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 7393 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 7385 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.9శాతం హాజరు ఉందని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.